


# చైతన్యరథం


సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారు
18, 19 తేదీల్లో రెండు రోజులు

5

## గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా విశాఖ రీజియన్



- గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా విశాఖ రీజియన్
- 7 గ్రోత్ డ్రైవర్స్, 10 పాలసీలతో అభివృద్ధి ప్రణాళికలు
- 2032 కల్లా 135 బిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- మురికివాడలు లేని నగరంగా దానిని తీర్చిదిద్దాలి
- అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్
- వీఈఆర్ అభివృద్ధి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- శాఖల వారీగా యాక్షన్ ప్లాన్, 49 ప్రాజెక్టులపై చర్చ

3

*సమగ్ర ప్రణాళికతో విశాఖ ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)ను గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అన్ని విధాలా విశాఖ రీజియన్ అభివృద్ధి కావాలని నిర్దేశించారు. విశాఖను మురికి వాడలు లేని నగరంగా తీర్చి దిద్దాలని, వీఈఆర్ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణను వివాదాలు లేకుండా జరపాలని సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఇలా మూడు ఎకనమిక్ రీజియన్లుగా మొత్తం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిపై తొలిసారి శుక్రవారం మంత్రులు, ఉన్నతా ధికారులు, జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో సీఎం సమీక్ష నిర్వహించారు. 7 గ్రోత్ డ్రైవర్స్, 10 పాలసీలతో వీఈఆర్ అభివృ ద్ధి చేద్దామని, దీంతో 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు.*

## ఐటీ డెస్టినేషన్ కేంద్రంగా విశాఖ




- నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీ వేదికగా మారబోతోంది
- ఏఐ, డేటా సెంటర్లతో ఎకో సిస్టం ఏర్పడుతోంది
- స్టార్టప్ కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహం
- 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రీజియన్
- కాగ్నిజెంట్‌లో 85 శాతం మంది భారతీయులే
- భవిష్యత్తులో ఇక్కడ లక్ష మందితో పనిచేయాలి
- కాగ్నిజెంట్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు
- 25 వేల ఉద్యోగాలు: కాగ్నిజెంట్ సీఈవో

2

*విశాఖ అత్యంత సురక్షిత నగరం. ఏఐ, డేటా సెంటర్లతో ఐటీ డెస్టినేషన్, నాలెడ్జి ఎకానమీ, టెక్నాలజీ కేంద్రంగా ఎకో సిస్టం ఏర్పడుతోంది.. కాగ్నిజెంట్‌లో 85 శాతం మంది భారతీయులే.. ఆ సంస్థ సీఈవో కూడా భారతీయుడే కావటం విశేషం.. భవిష్య త్తులో విశాఖ క్యాంపస్‌లో లక్ష మంది ఉద్యోగులతో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. మరో 8 సంస్థల ఏర్పాటుకు భూమి పూజ చేశారు. గతంలో హైదరా బాద్‌లో నాటి టీడీపీ ప్రభుత్వం రూపొందించిన ఎకో సిస్టంతో ఐటీ నిపుణులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారు. ఆ విజన్‌తోనే దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారని వ్యాఖ్యానించారు. విశాఖ 2032కి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనామిక్ రీజియన్ తయారు కానుందని తెలిపారు.*

## కాగ్నిజెంట్.. మరో మైలురాయి

- ❑ అందరం కలిసి తెలుగువారు గర్వపడేలా కృషిచేద్దాం
- ❑ సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయడం మా అదృష్టం
- ❑ ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దుతాం
- ❑ విశాఖ నగరాలతో కాదు.. ప్రపంచంతో పోటీ పడుతోంది
- ❑ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపనలో మంత్రి లోకేష్

4



*విశాఖపట్నంకు అంతర్జాతీయ ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ రాక చారిత్రక మైలు రాయిగా మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం. ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఇవాళ విశాఖపట్టణానికి, అలాగే ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి చరిత్రాత్మక రోజు. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు. కాగ్నిజెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యానికి ఇది ప్రారంభంగా అభివర్ణించారు.*

## లోయలో ప్రైవేటు బస్సు బోల్తా

- అల్లూరి జిల్లాలో ఘోర ప్రమాదం
- తొమ్మిది మంది మృతి, పలువురికి గాయాలు
- మెరుగైన వైద్యం సీఎం చంద్రబాబు ఆదేశం
- ఘటనాస్థలిని పరిశీలించిన మంత్రులు
- తక్షణమే సహాయక చర్యలకు ఏర్పాట్లు

4



## త్వరలో ఈడబ్ల్యూఎస్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీలు

- 2014-19 మధ్యకాలం ఆ కులాలకు స్వర్ణయుగం
- కాపుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు పెద్దపీట
- విదేశీ విద్యా పథకం పునరుద్ధరణకు చర్యలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి
- ఈడబ్ల్యూఎస్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో ఆత్మీయ సమావేశం

9

## పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్

- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సువర్ణావకాశం
- పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు
- స్పీడ్ ఆఫ్ బిజినెస్‌కు ప్రభుత్వం పూర్తి సహకారం
- ఎస్క్రో ఖాతాతో వారికి ప్రోత్సాహకాలు అందజేస్తాం
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
- ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో ప్రారంభం

10



## వెలిగొండతో వెలుగులు నింపుతాం



- 2026 కల్లా ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- పనుల రోజువారీ లక్ష్యాలు నిర్దేశించాం
- దగాకి మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్
- జలవనరుల మంత్రి నిమ్మల

9

# ఐటీ డెస్టినేషన్ కేంద్రంగా విశాఖ

- ఏఐ, డేటా సెంటర్లతో ఎకో సిస్టం ఏర్పడుతోంది
- స్టార్టప్ కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహం
- 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రీజియన్
- కాగ్నిజెంట్‌లో 85 శాతం మంది భారతీయులే
- భవిష్యత్తులో ఇక్కడ లక్ష మందితో పనిచేయాలి
- కాగ్నిజెంట్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు
- 25 వేల ఉద్యోగాలు: కాగ్నిజెంట్ సీఈవో ప్రకటన






విశాఖపట్నం(చైతన్యరథం): అత్యంత సురక్షిత నగరం విశాఖ లో ఐటీ ఎకో సిస్టం ఏర్పడుతోంది..ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ల వల్ల ఐటీ కేంద్రంగా అవతరిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. విశాఖపట్నం కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి శుక్రవారం శంకు స్థాపన చేశారు. దానితో పాటు మరో 8 సంస్థలకు కూడా శంకు స్థాపనలు జరిగాయి. ఇక్కడ 25 వేల మంది ఉద్యోగులు పనిచేసే లా అత్యాధునిక వసతులతో కాగ్నిజెంట్ క్యాంపస్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణాన్ని కాగ్నిజెంట్ పూర్తి చేసు కోనుంది. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కాగ్నిజెంట్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇన్ హౌస్ కంపెనీగా ఉన్న కాగ్నిజెంట్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తోంది. చెన్నై, హైదరాబాద్, బెంగుళూ రు, కలకత్తా, పూణేలో కాగ్నిజెంట్ సంస్థ కార్యకలాపాలు ఉన్నా యి. ఇప్పుడు విశాఖకూ కాగ్నిజెంట్ అడుగుపెట్టింది. హ్యాపెనింగ్ సిటీ విశాఖకు రావాలని కాగ్నిజెంట్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు.

## భవిష్యత్తులో లక్ష మందితో పనిచేయాలి

త్వరలో 25 వేల మందితో పనిచేసే కేంద్రంగా కాగ్నిజెంట్ త్వరలోనే తయారుకావాలి. 34 బిలియన్ డాలర్ల పెట్టుబడితో కాగ్నిజెంట్ కార్యకలాపాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కాగ్నిజెంట్‌లో 85 శాతం మంది భారతీయులే. ఆ సంస్థ సీఈఓ కూడా భారతీయుడే కావటం విశేషం. భవిష్యత్తులో విశాఖ క్యాం పస్‌లో లక్ష మంది ఉద్యోగులతో పనిచేయాలి. ప్రపంచవ్యాప్తంగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ కంపెనీగా కాగ్నిజెంట్ ఎదుగుతోంది. గతంలో హైదరాబాద్‌లో నాటి టీడీపీ ప్రభుత్వం రూపొందించిన ఎకో సిస్టంతో ఐటీ నిపుణులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారు. 3 దశాబ్దాల క్రితం చేసిన విజన్‌తోనే దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం ఇస్తున్నారు. 1995లో వచ్చిన ఇంటర్నెట్ రివల్యూ షన్‌తో పాటు ఐటీ ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకున్నాం. అందుకే ఐటీకి బ్యాక్ బోన్‌గా భారతీయులు నిలిచే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు ఏఐ విషయంలో కూడా ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసు కోవాలని భావిస్తున్నాం. ఆ దిశగానే ఏఐ, డేటా సెంటర్లతో విశాఖ ఐటీ డెస్టినేషన్‌గా, నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా తయారవుతోందని వెల్లడించారు.

## బెస్ట్ కనెక్టివిటీ.. మోస్ట్ లివబుల్

విశాఖ నగరానికి బెస్ట్ కనెక్టివిటీ ఉండడంతో పాటు.. మోస్ట్ లివబుల్ సిటీగా ఉంది. భోగాపురం విమానాశ్రయం, మెట్రో లాంటి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు వస్తాయి. ప్రపంచం లోనే మోస్ట్ హ్యాపెనింగ్ సిటీగా విశాఖ రూపుదిద్దుకుంటుంది. నౌకాదళ కేంద్రం నుంచి టూరిజం కేంద్రంగా, ఇప్పుడు టెక్ సిటీగా విశాఖ ఎదిగింది. కాగ్నిజెంట్‌తో పాటు 8 సంస్థలకు ఈ రోజు భూమిపూజ చేశాం. గూగుల్ కూడా త్వరలోనే డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఇప్పటికే విశాఖలో 150 టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయి. ఈ ప్రాంతంలో నైపుణ్యం సాధించిన యువత ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడ్డారు. దేశంలోని ఇతర ప్రాం తాలతో పోలిస్తే 20 శాతం జీవన వ్యయం కూడా తక్కువ. ప్రపం చంలోనే బెస్ట్ అండ్ మోస్ట్ లివబుల్ సిటీగా విశాఖను తీర్చిది ద్దుతాం. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షిత నగరం కూడా విశాఖే. 2032కి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనామిక్ రీజియన్ తయారవుతుందని తెలిపారు.

## ఐటీ కంపెనీలకు భూములు.. గేమ్ ఛేంజర్

ఎకరా భూమి 99 పైసలకే ఐటీ కంపెనీలకు ఇవ్వటం ఓ గేమ్ ఛేంజర్. గుజరాత్‌లో టాటా నానో కారు తయారీ కేంద్రానికి కూడా 99 పైసలకే ఎకరా చొప్పున భూమి ఇచ్చారు. ఇటీవలే భాగస్వామ్య సదస్సులో 613 ఎంఓయూల ద్వారా రూ.13.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అలాగే ఎస్ఐపీబీల ద్వారా మరో రూ.8.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించాం. నేషనల్ క్యాంటం మిషన్‌ను అందిపుచ్చుకుని ఏపీలోని అమరావతిలో క్యాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దేశం లోనే తొలి క్వాంటం కంప్యూటర్ కేంద్రం అమరావతిలో ఏర్పాటు కాబోతోంది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు తమ ప్రధాన కార్యాలయాలను భారతదేశంలో పెట్టుకుంటున్నారు. భార తదేశం వైపు ప్రస్తుతం ప్రపంచం మొత్తం చూస్తోంది. ఈ క్రమం లో ఏపీని, విశాఖను మరింతగా అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థలు విశాఖకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని కూడా విశాఖలో పెట్టాలని కోరుతున్నా ను. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ జోన్లు ప్రపంచస్థాయి ఉత్ప త్తులు తయారు చేస్తున్నాయి. పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ఇచ్చేందుకు ఎస్క్రో ఖాతాను పెడుతున్నాం. ఈ తరహాలో ఆలోచిం చే ప్రభుత్వాలు ఉండవు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్‌లకు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులను కూడా రూపొందిస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.




## 8 వేలు కాదు.. 25 వేలు

కాగ్నిజెంట్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఆ సంస్థ సీఈఓ రవికుమార్ కీలక ప్రకటన చేశారు. విశాఖ కాగ్నిజెంట్ సంస్థలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించా రు. 8 వేల మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వంతో కాగ్నిజెంట్ సంస్థ ఒప్పందం చేసుకుంది. అయితే శంకుస్థాపన కార్యక్రమానికి ముందుగా రవికుమార్‌తో సీఎం చంద్రబాబు కొద్దిసేపు సంభాషించారు. 8 వేల ఉద్యోగాలు కాదని.. విశాఖ క్యాంపస్‌లో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు శంకుస్థాపన కార్యక్రమం వేదికగా చంద్రబాబు సమక్షంలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని రవికుమార్ ప్రకటించారు. విశాఖకు రావడం తన సొంతింటికి వచ్చి నట్టుందని రవికుమార్ తెలిపారు.

## మరో 8 సంస్థలకు శంకుస్థాపనలు

కాగ్నిజెంట్ సంస్థతో పాటు త్వరలోనే విశాఖ నుంచి మరి కొన్ని సంస్థలు కూడా కార్యాకలాపాలు మొదలు పెట్టనున్నాయి. వీటిల్లో కొన్నింటికి శు క్రవారం నాడే శంకుస్థాపనలు జరిగాయి. టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ వంటి సంస్థలకు శంకుస్థాపనలు జరిగాయి. త్వరలో విశాఖలో తమ కార్యకలాపాలు చేపట్టనున్నట్టు ఆయా సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ.3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగిస్తుం డడంతో రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో ఒక్క విశాఖ లోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డీబీవీ స్వామి, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు ఘంటా శ్రీని వాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, కాగ్నిజెంట్ సీఈ వో రవికుమార్, ఐటీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.









# గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా విశాఖ రీజియన్

విశాఖపట్నం(చైతన్యరథం): సమగ్ర ప్రణాళికతో విశాఖ ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)ను గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా  తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పరిశ్రమలు, ఐటీ, టూరిజం, అర్బన్ డెవలప్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతు లు.. ఇలా అన్ని విధాలా విశాఖ రీజియన్ అభివృద్ధి కావాలని నిర్దేశించారు. విశాఖను మురికి వాడలు లేని నగరం గా తీర్చిదిద్దాలని, వీఈఆర్ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణను వివాదాలు లేకుండా జరపాలని అధికారులకు సీఎం సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఇలా మూడు ఎకనమిక్ రీజియ న్లుగా మొత్తం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిపై తొలిసారి విశాఖలో శుక్రవారం మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో సీఎం సమీక్ష నిర్వహిం చారు. ఇందులో విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధి, రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ ఇతర రంగాలకు సంబం ధించి 49 ప్రాజెక్టులపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు.



- 7 గ్రోత్ డ్రైవర్స్, 10 పాలసీలతో అభివృద్ధి ప్రణాళికలు
- 2032 కల్లా 135 బిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- మురికివాడలు లేని నగరంగా దానిని తీర్చదిద్దాలి
- అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్
- వీఈఆర్ అభివృద్ధి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- శాఖల వారీగా యాక్షన్ ప్లాన్, 49 ప్రాజెక్టులపై చర్చ

### 10 పాలసీలతో అభివృద్ధి చేద్దాం

2024లో 52 బిలియన్ డాలర్ల జీడీపీతో ఉన్న వీఈఆర్‌ను 2032 నాటికి 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఎకాన మీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. 7 గ్రోత్ డ్రైవర్స్, 10 పాలసీలతో వీఈఆర్ అభివృద్ధి చేద్దామని, దీంతో 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. వీఈఆర్ మాస్టర్ ప్లాన్ సమర్థంగా అమలు చేస్తే 2047 నాటికి 750 నుంచి 800 బిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవచ్చన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రానున్న 3 నెలల్లో ఏం చేయాలనే దానిపై అధికా రుల కు సీఎం దిశానిర్దేశం చేశారు. విశాఖలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వీఈఆర్ పరిధిలో విస్తృతంగా ఉన్న వన రులు వినియోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చని తెలిపా రు. స్టీల్ సిటీ, ఇండస్ట్రియల్ సిటీ, ఫార్మా సిటీ, టూరిజం ఇలా అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు వీఈఆర్‌లో వీలు ఉంద న్నారు. అనకాపల్లిలో త్వరలో మెడ్‌టెక్ జోన్-2 ప్రారంభిస్తా మని, టాయ్స్ పార్క్‌లో పరిశ్రమలు పెట్టేవారికి ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. డిఫెన్స్ తయారీ కంపెనీలను ఆకర్షిం చాల్సి ఉందన్నారు. రీజియన్‌లోని ఏజెన్సీ ప్రాంతాలను మిగిలిన ప్రాంతాలతో అనుసంధానం చేయాలని, రహదారుల విస్తరణపైనా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి 2 నెలలకు ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యే కంగా సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.

### శాఖల వారీగా యాక్షన్ ప్లాన్

వీఈఆర్ కోసం వాణిజ్య పరిశ్రమలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పర్యాటకం, ఐఅండ్ఐ, ఆర్అండ్‌బీ, ఐటీఈ అండ్ సీ, వ్యవసాయం, అటవీ, వైద్యారోగ్యం, విద్య, నైపుణ్య శిక్షణ, విద్యుత్ ఇలా శాఖల వారీగా విడివిడిగా యాక్షన్ ప్లాన్ రూపొందించారు. వీఈఆర్ పరిధిలో ప్రస్తుతం చేపట్టిన, నూతనంగా చేపట్టాల్సిన రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులపైనా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులు సమష్టిగా ముందుకొస్తే ప్రైవేట్ పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుమతిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. పరిశ్రమలు తీసుకురావడం ద్వారా ఉత్తరాంధ్రలో వలసలు పూర్తిగా నిలిచిపోతాయని చెప్పారు. అవసరా నికి మించి డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించ కుండా ఐటీ, ఏఐ సంస్థలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు.

### ప్రాంతాలవారీ అనుకూల పంటలపై నివేదిక

విభిన్న పంటల సాగుకు విశాఖ రీజియన్ ఎంతో అనుకూలంగా ఉంటుంది. ఆయిల్ పామ్‌ను ప్రోత్సహిస్తూనే అంతర పంటలుగా కోకో, అరటి, మిరియాలు వంటి పంటలను పండించేలా చూడాలి. ఏ ప్రాంతం.. ఏ పంటలకు అనుకూలం అనే దానిపై జిల్లాల కలెక్ట ర్లు నివేదిక తయారు చేయాలి. ఏజెన్సీలో స్పైసెస్, స్ట్రాబెర్రీ వంటి వాటితో సహా అన్ని పంటలు పండించేందుకు అవకాశం ఉంది. దానిని వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. లాభసాటి పంటల వైపు రైతుల్ని మళ్లించేలా ప్రయత్నిం చా లని.. పౌల్ట్రీ ఫామ్‌లు పెద్దఎత్తున వస్తే ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ రీజియన్‌లో సాగును ప్రోత్సహించాలని సూచిం చారు. అన్ని చెరువులు, రిజర్వాయర్లను నింపాలని.. ఆక్వా కల్చర్ వృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదికను వచ్చే వీఈఆర్ సమీక్షా సమావేశానికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

### వీఈఆర్ పరిధిలో మొత్తం 9 జిల్లాలు..వివరాలు

వీఈఆర్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఉన్నాయి. ప్రస్తుతం 1.65 కోట్ల జనాభా, 38,000 చదరపు కి.మీ విస్తీర్ణం, 52 బిలియన్ డాలర్ల జీడీపీ, 3,170 డాలర్ల తలసరి ఆదాయం, 70 లక్షల వర్క్ ఫోర్స్ ఉంది. ఏపీలో వీఈఆర్ భాగస్వామ్యం.. 31 శాతం భౌగోళిక విస్తీర్ణం, 23 శాతం జనాభా, 30 శాతం జీడీపీగా ఉంది. 7 గ్రోత్ డ్రైవర్ల ద్వారా అభివృద్ధి.. గ్లోబల్ పోర్ట్, నెక్స్ట్ జెన్ ఐటీ, అగ్రికల్చర్, టూరిజం, హెల్త్ కేర్ హబ్, ప్లాన్డ్ అర్బనైజేషన్-హౌసింగ్, అత్యుత్తమ మౌలిక వసతులు ఉన్నాయి. మొత్తం 6 పోర్టులు ఉండగా ప్రస్తుతం ఉన్న ఆపరేషనల్ పోర్టులు విశాఖపట్నం, గంగవరం, కాకినాడ డీప్ వాటర్, కాకినాడ యాంకరేజ్ పోర్టులు..కొత్త పోర్టులు కాకినాడ గేట్ వే, మూలపేట ఉన్నాయి. కొత్తగా 7 రైల్వే ప్రాజెక్టులు, 9 రహదారుల ప్రాజెక్టులు, 77 కి.మీ మేర వైజాగ్ మెట్రో రైల్ రానున్నాయి. 12 తయారీ కేంద్రాలు, 18 వ్యవసాయ ప్రాంతాలు, వరల్డ్ క్లాస్ నర్సరీ, ఫుడ్ పార్క్స్, ఆక్వాపార్క్, 5 ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశారు. వీఈఆర్ అభివృద్ధికి అదనంగా 7.5 లక్షల ఇళ్లు, 10 వేల హోటల్ రూములు, 20 వరకు మెడికల్, ఐటీ, స్కిల్లింగ్ కాలేజీలు, 5,000 హాస్పటల్ బెడ్స్, పరిశ్రమలకు 50 వేల ఎకరాలు, 50 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల గిడ్డంగులు అవసరం ఉంది.

### ప్రత్యేక పర్యాటక కేంద్రంగా విశాఖ

కైలాసగిరి నుంచి భీమిలి వరకు 40 చదరపు కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని రాష్ట్ర పర్యాటకానికి కోర్ సిటీగా అభివృద్ధి చేయాలని మాస్టర్ ప్లాన్‌లో రూపొందించారు. ప్రధానంగా 5 బీచ్ ఫ్రంట్‌లు, వరల్డ్ క్లాస్ థీమ్ పార్క్, వాటర్ స్పోర్ట్స్ హబ్‌లతో అంతర్జాతీయ టూరిజం కేంద్రంగా విశాఖను తీర్చిదిద్దనున్నారు. కైలాసగిరి మాస్టర్ ప్లాన్ కింద మెగా రీ డిజైన్‌కు శ్రీకారం చుట్టనున్నారు. ఈ సమా వేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్రతో పాటు సీఎస్ విజయానంద్, ఉన్నతాధికారులు, 9 జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.



## ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పురోగతిపై

# సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్

విశాఖపట్నం(చైతన్యరథం): ఉత్తరాంధ్రలోని వివిధ ప్రాజెక్టుల పురోగతి తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహిం చారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సమీక్ష అనంతరం ఆ ప్రాంతంలోని వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిని సీఎం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు.నిర్మాణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విశాఖ ఐటీ సెజ్ విస్తరించిన కాపులుప్పాడ వద్ద ఐటీ హబ్, జీసీసీ ప్రాజెక్టుల నిర్మాణాలను సీఎం పరిశీలించారు. సాగర తీరాన్ని ఆనుకుని భీమిలి వద్ద ఏర్పాటు అవుతున్న టూరిజం హబ్ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్ నుంచి తిలకిం చారు. అక్కడకు సమీపంలోనే భోగాపురం వద్ద నిర్మాణంలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయ పనుల పురోగతిని పరిశీలించారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు రహదారుల కనెక్టివిటీతో పాటు అనుసంధానంగా టౌన్‌షిప్ అభివృద్ధి తదితర పనులకు సంబం ధించి అధికారులకు సూచనలు చేశారు. అలాగే భోగాపురం వద్దే ఎడ్యుకేషన్ హబ్‌లో భాగంగా ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. విశాఖలోని ఆనందపురం వద్ద వివిధ డేటా సెంటర్లకు కేటాయించిన భూములను కూడా సీఎం ఏరియల్ విజిట్ ద్వారా పరిశీలన చేశారు. వీటితో విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో భాగం గా సబ్బవరం, పెందుర్తి మండలాల్లో వచ్చే వివిధ పరిశ్రమలకు సంబంధించి ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు భూముల లభ్యత గురించి కూడా ముఖ్యమంత్రి ఆరా తీశారు. హెలికాప్టర్ ద్వారా ఏరియల్ విజిట్ చేసిన సీఎం విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో ఐటీ, ఫార్మా, ఇండస్ట్రియల్ తదితర క్లస్టర్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులకు రోడ్డు, రైల్ కనెక్టివిటీతో పాటు లాజిస్టిక్స్‌కు సంబంధించి కూడా అధికారులకు సూచనలు చేశారు.




# కాగ్నిజెంట్ రాక.. చారిత్రక మైలురాయి

- అందరం కలిసి ఏపీ, విశాఖ, తెలుగువారు గర్వపడేలా కృషిచేద్దాం
- చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం
- ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దుతాం
- విశాఖ నగరాలతో కాదు.. ప్రపంచంతో పోటీ పడుతోంది
- కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపనలో మంత్రి లోకేష్

విశాఖపట్నం (చైతన్య రథం): అందరం కలిసి ఏపీ, విశాఖ, తెలుగువారు గర్వపడేలా కృషిచేద్దామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంకు అంతర్జాతీయ ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ రాక చారిత్రక మైలు రాయిగా అభివర్ణించారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం. ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. "ఏపీ నాయకత్వంపై విశ్వాసం ఉంచినందుకు కాగ్నిజెంట్ సంస్థ రవి, సూర్యకు ధన్యవాదాలు. అంతర్జాతీయస్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టటం చారిత్రాత్మక మైలు రాయి. ఇవాళ విశాఖపట్టణానికి, అలాగే ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి చరిత్రాత్మక రోజు. కాగ్నిజెంట్ ద్వారా 8వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. రవి అయితే.. 20 వేల ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. విశాఖలో కాగ్నిజెంట్ తాత్కాలిక క్యాంపస్‌ను కూడా ఈ రోజే ప్రారంభించడం జరిగింది. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు. కాగ్నిజెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యానికి ఇది ప్రారంభం. వైజాగ్ అభివృద్ధి చెందడం మాత్రమే కాకుండా ముందుండి నడిపిస్తుంది.

## కాగ్నిజెంట్ రాక టెక్ యుగానికి నాంది

"కాగ్నిజెంట్ సంస్థ సుమారు 15 వందల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఇప్పటికే తాత్కాలిక క్యాంపస్ లో వెయ్యి మంది పనిచేస్తున్నారు. ఈ కేంద్రం కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై దృష్టి సారించనుంది. ఈ పెట్టుబడి హైక్వాలిటీ జాబ్స్‌ను తీసుకురావడమే కాకుండా విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్‌ను బలపరుస్తూ.. ఒక కొత్త టెక్ యుగానికి నాంది పలుకుతుంది. ఇది కేవలం భూమిపై పెట్టుబడి కాదు. అవకాశాల్లో పెట్టుబడి. ఈ క్యాంపస్‌లోని ప్రతి సీటు ఒక ఉద్యోగం, ఒక కల, మన యువత భవిష్యత్ తయారవుతున్న ఒక అవకాశం" అని పేర్కొన్నారు.

## ఏపీ, తెలుగువారు గర్వపడేలా చేస్తాం

"ఈ ఒప్పందం వెనుక ఓ కథ ఉంది. దావోస్‌లో జనవరి 23 నా బర్త్ డేకి ఈ జర్నీ మొదలైంది. నేను రవిని కలిసినప్పుడు అనేక ప్రశ్నలు అడిగారు. అన్నింటికి సమాధానం చెప్పాను. ముఖ్యమంత్రి అనుమతి తీసుకుని ఎకరా భూమిని 99 పైసలకే కేటాయిస్తామని చెప్పాను. రవి ఆశ్చర్యపోయారు. ఇది సాధ్యమేనా? అని అడిగారు. 99 పైసలకే భూమి ఇస్తే పరిశ్రమలు వస్తాయా? అని సీఎం అడిగారు. అవకాశమిస్తే విశాఖలో చరిత్ర సృష్టిస్తామని చెప్పాను. ఈ రోజు కాగ్నిజెంట్ విశాఖకు వచ్చింది. సీఎం చంద్రబాబుకు 11 నెలలు అంటే సుదీర్ఘ కాలం. ఆయనకు రియల్ టైమ్‌లో నిర్ణయాలు జరగాలని ఆశిస్తారు. ఆయన కేబినెట్‌లో మంత్రులందరం స్వేచ్ఛగా రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. అందరూ 1995నాటి యుగం గురించి చెబుతున్నారు. 2024 యుగం కూడా ప్రారంభమైంది. ఏపీని, తెలుగువారిని గర్వపడేలా చేస్తాం. చాలా రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడతాయి. కానీ ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతోంది. ఏపీలో నిర్ణయాలు ఫైల్స్‌లోనే ఆగిపోవు. అవి ఇలాంటి ఫౌండేషనల్‌గా మారతాయి. మేము రెడ్ టేప్‌ను రెడ్ కార్పెట్‌తో మార్చేశాం. దానికి కాగ్నిజెంట్ ఉదాహరణ" అన్నారు.




## చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం

ఏపీలో 25మంది మంత్రుల్లో 17మంది కొత్తవారున్నారు. మెజార్టీ ఎమ్మెల్యేల్లో మొదటిసారి గెలిచిన వారున్నారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం. నాయకత్వం అంటే కేవలం ప్రకటన కాదు. సాధించిన ఫలితాల గురించి, దానికి ఈ రోజు ప్రత్యక్ష సాక్ష్యం. ముఖ్యమంత్రి పెద్దపెద్ద కలలు కంటారు. ఏపీ దానికి ఇంకా పెద్దగా సాధిస్తుంది. అది మాకు చాలా గర్వకారణం. కాగ్నిజెంట్ విశాఖను ఎంచుకోవడం నమ్మకానికి నిదర్శనం" అని లోకేష్ ఉద్ఘాటించారు.

## ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దాలనేది మా లక్ష్యం

ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దాలనేది మా లక్ష్యం. ఏపీ ఐటీ, జీసీసీ హబ్‌గా విశాఖ మారుతుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కేంద్రంగా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ రూపుదిద్దుకుంటుంది. విశాఖ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదు. విశాఖ ప్రపంచంతో పోటీ పడుతోంది. వై నాట్ వైజాగ్ అనే ప్రశ్న ఉదయించేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమల్ని ఈ ప్రాంతానికి ఆహ్వానిస్తున్నాం. ఆర్సెలార్ మిట్టల్‌లాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ ప్రాంతానికి వస్తోంది. గతంలో హైదరాబాద్‌లో ఊరు చివరగా జూబ్లిహిల్స్ చెక్ పోస్టు ఉండేది. ఇప్పుడు అక్కడ చెక్ పోస్టు కాదు అంతర్జాతీయస్థాయి మౌలిక సదుపాయాలకు ప్రతీకగా మెట్రో స్టేషన్ ఉంది. 30 ఏళ్ల క్రితం చేసిన విజన్‌కు నిదర్శనంగా హైదరాబాద్‌లోని అభివృద్ధి నిలుస్తోంది. విశాఖను కూడా అదేవిధంగా అభివృద్ధి చేస్తాం" అన్నారు.


## కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి

"మా ముఖ్యమంత్రి ఓ జీపీఎస్. నిరంతరం అందరినీ అభివృద్ధివెంట పరుగులు పెట్టిస్తారు. రాష్ట్రంలో పెట్టిన ప్రతీ ప్రాజెక్టునూ ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి చేయూత అందిస్తామని చెప్పాం. ఇప్పుడు కాగ్నిజెంట్‌కు కూడా అదేస్థాయి ప్రోత్సాహం అందిస్తాం. కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. యువత నైతిక విలువలు అలవర్చుకోవాలి. 5 లక్షల ఐటీ ఉద్యోగాలు ఈ ప్రాంతానికి వచ్చేలా మా ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధి బాటలో నడుపుతుంటే ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు పురోగతి బాట పట్టిస్తున్నారు. వారిరువురూ 25 ఏళ్ల వయస్సున్న యువకుల్లా దేశ, రాష్ట్రాభివృద్ధికి పనిచేస్తున్నారు. వీరినుంచి మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. అందరం కలిసి ఏపీ, విశాఖ, తెలుగువారు గర్వపడేలా కృషి చేద్దాం" అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.






# సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారు



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారైంది. డిసెంబరు 18, 19 తేదీల్లో ఆయన న్యూఢిల్లీ లో పర్యటించనున్నారు. ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు వెలగపూడి సచివాలయంలోని హెలిప్యాడ్ నుంచి విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి సీఎం చంద్రబాబు బయలు దేరి వెళ్లనున్నారు. ఆ రాత్రి వన్ జనపథ్‌లో ఆయన బస చేయ నున్నారు. 19వ తేదీ సాయంత్రం 6. 40 గంటలకు ఢిల్లీ నుంచి తిరిగి విజయవాడకు సీఎం చంద్రబాబు బయలుదేరనున్నారు. అయితే 18వ తేదీ రాత్రి.. కేంద్రంలోని పలువురు కీలక నేతలతో పాటు.. ఉన్నత స్థాయి అధికారులను సీఎం చంద్రబాబు సమావే శమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే 19వ తేదీ కూడా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తు న్నాయి. ఏపీకి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్రా నికి అవసరమైన కేంద్ర నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబం ధించిన అనుమతులతో పాటు ఆమోదం అంశాలపై వారితో సీఎం చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబరు 19వ తేదీతో ముగియనున్నా యి. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు సీఎం చంద్రబాబు న్యూఢి ల్లీ చేరుకోనున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# వైజాగ్ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్ష

**హాజరైన విద్య, ఐటీ మంత్రి లోకేష్**



విశాఖపట్నం (చైతన్య రథం): వైజాగ్ ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్) అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన రుషికొండ ఏ-1 గ్రాండ్ కన్వెన్షన్‌లో జరిగిన మొదటి సమీక్షా సమావేశంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు.

వైజాగ్ ఎకనమిక్ రీజియన్ పరిధిలోని 9 జిల్లాల్లో చేపట్టే 49 ప్రాజెక్టుల అమలుకు కార్యాచరణ ప్రణాళికపై ఈ సందర్భంగా చర్చించారు. విశాఖ ప్రాంతంలో ఐటీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విశాఖను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో ఐటీ, ఐటీ సేవల వాటా 10 శాతంగా ఉండాలని సూచించారు. విశాఖలో 10 గిగావాట్లమేర డేటా సెంటర్ల ఏర్పాటుకు మూమెంటం వచ్చిందని తెలిపారు. జీసీసీలు, ఐటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. సమావేశానికి పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.




# విశాఖలో మంత్రి లోకేష్ 77వ రోజు ప్రజాదర్బార్

- ప్రజలనుంచి వినతులు స్వీకరించిన మంత్రి
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ



విశాఖపట్నం (చైతన్య రథం): పలు ఐటీ సంస్థలకు శంకుస్థాపన చేసేందుకు విశాఖ చేరుకున్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఉదయం విశాఖ పార్టీ కార్యాలయంలో 77వ ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వివిధ సమస్యలపై వారినుంచి అర్జీలు స్వీకరించారు. స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్‌లో గత 40 ఏళ్లుగా నిర్వహిస్తున్న విశాఖ విమల విద్యాలయాన్ని (స్టీల్ ప్లాంట్) ఏకపక్షంగా మూసివేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయడంతోపాటు పెండింగ్ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విశాఖ విమల విద్యాలయం స్కూల్స్ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిబ్బంది మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ స్టాఫ్‌కు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. తన తండ్రికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిని దివకాల గంగారాజు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని విశాఖ అంబేద్కర్ కాలనీకి చెందిన ఈర్ల అప్పలరాజు మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే మెడికల్ ఇన్‌వాలిడేషన్ స్కీమ్‌ను ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తింపజేసి, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. యలమంచిలి మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి వెంకటరమణమూర్తి రాజు (కన్నబాబు) ప్రోద్బలంతో తనపై నమోదు చేసిన రౌడీషీట్‌ను ఎత్తివేయాలని అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం లోవపాలెం గ్రామానికి చెందిన గనగళ్ల వివేక్ కోరారు. ఆయా వినతులను పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



# క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన




విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ కాపులుప్పాడలో క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ భవన నిర్మాణానికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.115 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

హైదరాబాద్‌లో చేసిన మ్యాజిక్‌ను సీఎం చంద్రబాబు విశాఖలో రిపీట్ చేస్తున్నారు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ "మీరు చూస్తున్నది అంతా చరిత్ర. గతంలో హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు. అలాంటి మ్యాజిక్కే మళ్లీ చంద్రబాబు ఏపీలోని విశాఖలో చేస్తున్నారు. లోకల్ అంత్రపెన్యూర్స్‌ను మేం ప్రోత్సహిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలతో ముందుకు వెళ్తున్నాం. విశాఖలో గాజువాక, భీమిలి ఎమ్మెల్యేలకు అత్యధిక మెజార్టీని ప్రజలకు కట్టబెట్టారు. నాకు మూడో అత్యధిక మెజార్టీ వచ్చింది. ప్రజలు మాపై ఎంతో విశ్వాసం ఉంచారు. వారు నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడున్న ఎండీలను నేను మొదటిసారి కలుస్తున్నా. శంకుస్థాపన కార్యక్రమంలోనే నేను కలుస్తానని చెప్పా. అదీ పెట్టుబడులపట్ల మా కమిట్‌మెంట్" అన్నారు.

**18 నెలల్లో 190 బిలియన్ డాలర్లు**

"గత 18 నెలల్లో 190 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాం. మాకు ఏదైనా వదిలిపెడతారా? అని ఇతర రాష్ట్రాల వారు ప్రశ్నిస్తున్నారు. దేశంలో ప్రతి పెట్టుబడికి మేం పోటీ ఇస్తున్నాం. ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉంటే.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు అద్భుతమైన నాయకులు. 75 ఏళ్ల వయసులోనూ పరిగెడుతున్నారు. వీరి నాయకత్వం భారతదేశం, ఏపీకి ఎంతో అదృష్టం. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. ఏపీ, విశాఖ తెలుగు ప్రజలను గర్వపడేలా చేస్తాం. యువత వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలి. కష్టపడి పనిచేయాలి. విజయానికి దగ్గరి దారులు లేవు. చంద్రబాబు నిత్యం 19 గంటలు శ్రమిస్తారు. విశాఖ గౌరవాన్నిపెంచే విధంగా మీరు పనిచేయాలి. ముందుండి నడిపించాలి. తర్వాతి తరాలకు మార్గదర్శకంగా ఉండాలి. నేను విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తా. విశాఖ మ్యాజికల్ సిటీ. మీరు రౌడీలను తరిమికొడతారు. రౌడీల చుట్టూ రౌడీలే ఉంటారు. దేశానికి నడిపించాలి అనుకునేవారి చుట్టూ పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నవారే ఉంటారు. అందరం కలిసి విశాఖకు గర్వకారణంగా నిలుద్దాం. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్లు, విశాఖను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. అభివృద్ధి చెందిన దేశంగా నిలవాలంటే నైతిక విలువలు కూడా ముఖ్యమేనని గుర్తించాలి" అని లోకేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో విపిన్ విండ్యాల్, డైరెక్టర్ అశుతోష్ కౌశిక్, ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతే.. టార్చ్‌బేరర్స్!

- ఏపీకి మంచిపేరు తెచ్చేలా కృషి చేయండి
- కాగ్నిజెంట్ సిబ్బందికి మంత్రి లోకేష్ పిలుపు
- విశాఖలో కాగ్నిజెంట్ తాత్కాలిక క్యాంపస్‌ను ప్రారంభించిన లోకేష్



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖపట్నంలో ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ తాత్కాలిక క్యాంపస్‌ను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఫిన్‌టెక్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనస్వాగతం పలికారు. అనంతరం కాగ్నిజెంట్ తాత్కాలిక క్యాంపస్‌ను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి.. కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మధురవాడ హిల్ నెం-2లోని మహతి ఫిన్‌టెక్ భవనంలో వెయ్యిమంది సీటింగ్ కేపాసిటీతో ఈ తాత్కాలిక క్యాంపస్‌ను ఏర్పాటు చేశారు. కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ మొదటి దశ పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఫిన్ టెక్ భవనంలో కార్యకలాపాలను కొనసాగించనున్నారు. ఈ కేంద్రం కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై దృష్టి సారించనుంది.

### ఏడాదిలోనే విశాఖకు కాగ్నిజెంట్

అనంతరం మంత్రి లోకేష్ కాగ్నిజెంట్ ఉద్యోగులతో సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మీరంతా ఆంధ్రప్రదేశ్‌ను గర్వపడే విధంగా చేయాలి. యువతే టార్చ్ బేరర్స్. కష్టపడి జీవితంలో విజయం సాధించాలి. ఇవి ఎంతో ఉద్వేగభరిత క్షణాలు. గతేడాది జనవరి 23న రవిని కలిశాను. ఏడాదిలోనే కాగ్నిజెంట్ సంస్థను రాష్ట్రానికి తీసుకువచ్చాం. ఇప్పుడు యువత చరిత్రకు సాక్షులుగా నిలిచారు. భవిష్యత్‌లో విశాఖను మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాగ్నిజెంట్ సీఈవో ఎస్ రవికుమార్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి సూర్య, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల నారాయణన్, వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ హజ్రా, ఎంపీ భరత్, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## విశాఖలో టెక్ తమ్మినకు లోకేష్ శంకుస్థాపన



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ మధురవాడలోని హిల్ నెంబర్-2లో టెక్ తమ్మిన ఐటీ సంస్థ క్యాంపస్ నిర్మాణానికి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేశారు. ముందుగా హిల్ నెం-2లోని సంస్థ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం టెక్ తమ్మిన సంస్థ భవన నిర్మాణానికి మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. టెక్ తమ్మిన సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.62 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.తద్వారా 500 మందిగి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం అమెరికాలో ఉంది.నెదర్లాండ్స్, దుబాయ్, ఇండియాలో తన సేవలను అందిస్తోంది. కార్యక్రమంలో టెక్ తమ్మిన సీఈవో రాజ్ తమ్మిన,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కేవీఎస్జేవీ శాస్త్రి, ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నాన్ రెల్ టెక్నాలజీస్‌కు మంత్రి లోకేష్ భూమిపూజ



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ నాన్ ఐటీ సెజ్, హిల్ నెంబర్-2లో నాన్ రెల్ టెక్నాలజీస్ యూనిట్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు హిల్ నెంబర్-2లోని సంస్థ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. విశాఖలో ఏర్పాటుకానున్న నాన్ రెల్ టెక్నాలజీస్ సంస్థ రూ.50.60 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 567మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. కార్యక్రమంలో నాన్ రెల్ టెక్నాలజీస్ ఎండీ వినయ్‌బాబు మేక, సీఈవో పవన్ కుమార్ సామినేని, ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ భీమిలిలోని కాపులుప్పాడలో ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ సంస్థకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.140 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2,600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. కార్యక్రమంలో ఇమాజిన్నోవేట్ సంస్థ సీఈవో వి భార్గవ్ కృష్ణ, డైరెక్టర్ వి కృష్ణప్రియ, ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల మ్రంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘాట్‌రోడ్డు ప్రమాదం తీవ్రంగా కలచివేసింది..

### బాధితులకు ప్రభుత్వం ఆదుకుంటుంది: మంత్రి లోకేష్

అమరావతి (చైతన్య రథం): అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు-మారేడుమిల్లి ఘాట్‌రోడ్డు రాజుగారిమెట్టవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు వ్యక్తులు మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన వివరాలు తెలిసిన వెంటనే.. తక్షణ చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఆదేశాలిస్తూ.. ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడటంతో.. పలువురు దుర్మరణం పాలవడం బాధాకరం. క్షతగాత్రులకు అవసరమైన వైద్యాన్ని అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. మృతుల కుటుంబీకులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా" అని లోకేష్ పేర్కొన్నారు.

## విశాఖలో ఏసీఎన్ ఇన్ఫోటెక్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ ఐటీ సెజ్ హిల్ నెం-2లో ఏసీఎన్ ఇన్ఫోటెక్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్ సీఎం సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.30 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఏసీఎన్ ఇన్ఫోటెక్ సంస్థ 12 నెలల్లో తన వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ కార్యక్రమంలో ఏసీఎన్ ఇన్ఫోటెక్ సీఈవో చమన్ బేడ్, సీటీవో అమవ్ బేడ్, ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో సత్వా వాంటేజ్ క్యాంపస్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన

**రూ.1,500 కోట్ల పెట్టుబడి.. 25వేల మందికిపైగా ప్రత్యక్ష ఉద్యోగాలు**





విశాఖపట్నం (చైతన్య రథం): దేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్, కన్సల్టింగ్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలో విశాఖ మధురువాడలోని హిల్ నెంబర్-4లో నిర్మించనున్న సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. రూ.1,500 కోట్ల పెట్టుబడితో 30 ఎకరాల్లో నిర్మిస్తున్న క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా 25 వేలమందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పరోక్షంగా 40వేల నుంచి 50వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్‌లో గ్లోబల్ ప్రమాణాల గ్రేడ్-ఏ కార్యాలయాలు, ప్రీమియం నివాసాలు, ఇంటిగ్రేటెడ్ రిటైల్, హాస్పిటాలిటీ సౌకర్యాలు, స్మార్ట్ మొబిలిటీ, పునరుత్పత్తి శక్తి సమీకరణ, పట్టణ జీవన విధానానికి అనుగుణంగా ఈఎస్‌జీ ఆధారిత మౌలిక వసతులు కల్పించనున్నారు. విశాఖలో మొదటి మూడేళ్లలో మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్‌ను సత్వా సంస్థ అభివృద్ధి చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 4 మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్‌ను అభివృద్ధి చేయనుంది.

### విశాఖపట్నం ఏపీకి ఎకనామిక్ ఇంజన్

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. “విశాఖకు ఇదో ఉద్వేగభరిత ప్రయాణం. హైదరాబాద్ అభివృద్ధిలో సత్వా గ్రూప్ తనవంతు పాత్ర పోషించింది. వారి ప్రయాణం అద్భుతం. ఏపీలో పెట్టుబడులకు 2018 నుంచి నేను సత్వా గ్రూప్ వెంటపడుతున్నాను. ఇప్పటికి సాకారమైంది. మాపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు. విశాఖ అందమైన నగరం. అందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం. ఇక్కడున్న వారంతా చంద్రబాబునాయుడు హైదరాబాద్ అభివృద్ధి చేసిన తర్వాత పుట్టినవారు. చంద్రబాబు నాయకత్వంలో విశాఖలో అదే విధమైన అభివృద్ధి జరుగుతుంది. బెంగళూరు, గోవా కలయిక విశాఖ. ఇక్కడ విద్యావంతులతోపాటు నైపుణ్యం కలిగిన మానవ వనరులున్నాయి. సత్వా గ్రూప్ రాక ఆర్థిక అభివృద్ధికి ఉత్ప్రేరకం కానుంది. ఇప్పటికే విశాఖకు గూగల్ సంస్థ వచ్చింది. సత్వా గ్రూప్ రూ.1,500 కోట్ల పెట్టుబడి పెడుతోంది. 25వేల మందికి ఉద్యోగాలు ఇవ్వనుంది. విశాఖ ప్రజలు మాకు ఎప్పుడూ స్వాగతం పలుకుతారు. మా విజన్‌కు మద్దతుగా నిలుస్తారు. 2019లోనూ టీడీపీని ఇక్కడ గెలిపించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. విశాఖపట్నం ఏపీకి ఎకనామిక్ ఇంజన్‌గా నిలుస్తుంది. అనకాపల్లినుంచి విశాఖ వరకు ఎకనామిక్ రీజియన్ వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది.

### వచ్చే మూడున్నరేళ్లలో విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం

ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పెట్టుబడుల కోసం విశేషంగా కృషిచేస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో వచ్చే మూడున్నరేళ్లలో విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. విశాఖలో ప్రపంచస్థాయి విద్యాప్రమాణాలు నెలకొల్పుతాం. అందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం. హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు పడితే విశాఖకు పదేళ్ల సమయం చాలు. భవిష్యత్ భారతదేశానిదే. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తోంది. మేం మరిన్ని ఐటీ కంపెనీలు నెలకొల్పుతాం. ఇక్కడున్న యువతే ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లు. మీ పని తీరుతో భవిష్యత్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి. కష్టపడి పనిచేయాలని యువతకు మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్వా గ్రూప్ ఎండీ బిజయ్ కుమార్ అగర్వాల్, ప్లానింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ ప్రద్యుమ్న కుమార్ మిశ్రా, ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్,ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






# విశాఖలో ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌కు

## మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన




విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ భీమిలి మండలం కాపులుప్పాడలో ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ ఐటీ సంస్థ క్యాంపస్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. కార్యక్రమంలో ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ సీఈవో, ఎండీ జి మురళీ కృష్ణ, ప్రెసిడెంట్ జి రత్న, డైరెక్టర్ జి విప్రేష్ ఆనంద్, ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


# మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ ఐటీ సంస్థ క్యాంపస్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.109.73 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 1,775 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. కార్యక్రమంలో మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ హెడ్ ఆఫ్ టెక్నాలజీ డివిజన్ ధీరజ్ ఇంద్ర ప్రకాష్, హెడ్ ఫైనాన్స్ కపిల్ బన్సల్, ఎంపీ శ్రీభరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె పెళ్లిలోనూ పసుపుచొక్కా వదలని సోల్జర్...!

# చంద్రబాబు విజనే రాష్ట్రానికి శ్రీరామరక్ష!



**నిమ్మల రామానాయుడు**
రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

ఉదయాన్నే ఆయన ఏదో ఇంటి ముందు దర్శనమిస్తాడు... ఇంటిమనిషిలా వచ్చి వారుచేసే పనులను అందుకుని అందరి యోగక్షేమాలు తెలుసుకుంటాడు... వారు చెప్పే సమస్యలన్నీ విని మీ వెంట నేనున్నానంటూ ధైర్యం చెబుతాడు... కష్టాల్లో ఉన్న ప్రజలకు కొండంత అండగా నిలుస్తాడు... తాను ఏ స్థాయిలో ఉన్నా ఎటువంటి భేషజం లేకుండా అనునిత్యం జనంలో మేమకమవుతూ విలక్షణమైన పనితీరుతో ప్రజల మన్ననలు అందుకుంటున్నారు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి, పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడుఅసెంబ్లీలో ఒక్క పరుష పదజాలం కూడా ఉపయోగించకుండా కేవలం సబ్జెక్టు ఆధారంగా అనర్గళంగా మాట్లాడుతూ ప్రత్యర్థులకు ముచ్చెమటలు పోయిస్తారు. . కుమార్తె పెళ్లిలో కూడా పసుపుచొక్కాతోనే పాల్గొన్న అసలు సిసలైన తెలుగుదేశం పార్టీ కరుడుగట్టిన కార్యకర్త ఆయన. మూడుసార్లు వరుసగా పాలకొల్లు నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికై నిరాడంబర వ్యక్తిత్వంతో ప్రజలమనిషిగా పేరొందిన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అంతరంగం ఆయన మాటల్లోనే..!

### పేదల సేవకోసమే రాజకీయాల్లోకి వచ్చా!

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం అగర్తిపాలెం గ్రామం మాది. సాంప్రదాయ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నేను తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వ్యవసాయ పనులు చేస్తూనే చదువుకున్నాను. భీమవరం డిఎన్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేశా. చదువుకునేటపుడు ఎబిఎస్ఎఫ్‌లో చేరి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాను. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్శిటీలో యం.ఎ. [1992], యం.ఫిల్.[1995], జాగ్రఫీలో పి.హెచ్.డి.[2005] చేశాను. ఆ తర్వాత నర్సాపురం శ్రీ వై.ఎన్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశాను. ఆంధ్ర యూనివర్శిటీలో విద్యార్థి సంఘ నాయకునిగా ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నా. తొలుత 2005 సంవత్సరంలో రైతులకు సేవ చేయాలన్న ఉద్దేశంతో ఆగర్రు వ్యవసాయ సహకార పరపతి సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికై రైతుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషిచేశాను. అనంతరం చంద్రబాబు గారి ప్రోత్సాహంతో తెలుగు దేశం పార్టీలో చేరాను. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మదర్ థెరిస్సా, అన్న నందమూరి తారక రామారావు గారి స్ఫూర్తితో సమాజంలో అణగారిన వర్గాలు, పేదలకు సేవచేయాలన్న ధ్యేయంతో రాజకీయాల్లోకి వచ్చాను. బాబు గారి ఆశీస్సులతో పాలకొల్లు నుంచి 2014,2019,2024లో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందాను. గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక నాకు ఇరిగేషన్ మంత్రిగా అవకాశంకల్పించారు. అన్నదాతకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నా.

### చంద్రబాబు వద్ద పనిచేయడం గర్వంగా ఉంది!

రాష్ట్రాభివృద్ధిపై స్పష్టమైన విజన్, ఆలోచనలు కలిగిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. ఆయన విజనే రాష్ట్రానికి శ్రీరామరక్ష. అటువంటి నాయకుడి వద్ద పనిచేయడం గర్వంగా ఉంది. భవిష్యత్ తరాలకు ఆయన ఆశాకిరణం. 75ఏళ్ల వయసులో రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి లాంటి అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు వేగంగా ముందుకు సాగుతున్నారు. చంద్రబాబు గారి సారథ్యంలో వాటిని ఈసారి పూర్తిచేసి తీరుతాం. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ను ఐటి హబ్ గా మార్చిన చంద్రబాబు గారి సామర్థ్యాన్ని, పెట్టుబడుల ఆకర్షణల పనితనాన్ని యావత్ ప్రపంచం చూసింది. గతంలో నిరూపితమైన ఆయన విజన్ పై నమ్మకంతోనే ప్రస్తుతం ఏపికి పెట్టుబడిదారులు క్యూ కడుతున్నారు. సంక్షేమం, అభివృద్ధిని జోడెద్ల బండిలా నడపటంలో చంద్రబాబు అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారు. తాత, తండ్రికి తగ్గ వారసుడిగా యువనేత లోకేష్ తమ సత్తా నిరూపించుకుంటున్నారు. జగన్ అరాచకపాలనపై



## లీడర్ వాయిస్

గళమెత్తుతూ యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజానీకాన్ని జాగృతం చేయడంలో ఆయన విజయం సాధించారు. పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని... నేడు అధికారంలోకి వచ్చాక వాటిని పరిష్కారానికి కృషిచేస్తున్నారు. నేడు ఉత్తరాంధ్ర, రాయలసీమకు ఐటీ, ఎలక్ట్రానిక్ దిగ్గజ పరిశ్రమలు వస్తున్నాయంటే చంద్రబాబు, లోకేష్ కఠోర శ్రమే కారణం. అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. ఇప్పటికే 23.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగాలకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి.

### ఇరిగేషన్ రంగానికి ఎవరేం చేశారు?

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై 2014 -19 మధ్య కాలంలో రూ.72 వేల కోట్లు ఖర్చు చేశాం. అప్పట్లోనే పోలవరం 72 శాతం పూర్తి చేశాం. రికార్డ్ టైంలో పట్టిసీమ పూర్తి చేసి కృష్ణాడెల్టాకు సాగునీరు అందించారు. కృష్ణా నీటిని శ్రీశైలం రిజర్వాయర్ ద్వారా రాయలసీమ జిల్లాలకు తరలించాం. ఇది చంద్రబాబు ముందుచూపుకు నిదర్శనం. కానీ 2019-24 నడుమ జగన్ తన అయిదేళ్ల పాలనలో సాగునీటి రంగానికి కేవలం రూ.32 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అందులో కూడా రూ.10 వేల కోట్లు అధికారుల జీతాలు, నిర్వహణకు సరిపోయింది. వాస్తవంలో కేవలం రూ.22 వేల కోట్లు మాత్రం సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరంతో పాటు సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశారు. పోలవరం డయాఫ్రం వాల్ ధ్వంసం అయినా పట్టించుకోలేదు. మొత్తం సాగునీటి రంగాన్నే నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వంలో సాగునీటి రంగాన్ని మళ్లీ గాడిలో పెడుతున్నాం. పోలవరం పనులు ఇప్పటికే 88 శాతం పూర్తి చేశాం. 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

### సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి ఏమిటి?

సాగునీటి ప్రాజెక్టులంటే గుర్తుకు వచ్చేది అన్న ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వెలిగొండ ఇలా రాష్ట్రంలో ఏ సాగునీటి ప్రాజెక్టు పేరు చెప్పినా వాటి వెనుక ఆ ఇద్దరి కృషే ఉంటుంది. 2014-19 మధ్య కాలంలో వేగవంతంగా సాగిన ప్రాజెక్టుల నిర్మాణం... జగన్ అధికారంలోకి వచ్చాక చతికిలపడి పోయింది. గతప్రభుత్వంలో అనేక సాగునీటి ప్రాజెక్టులను ఎటువంటి నిధులు కేటాయించకుండా ఎండబెట్టారు. గత ఐదేళ్లు ముందుకు సాగని ప్రాజెక్టుల పనులు నేడు ఊపందుకున్నాయి. షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఐదేళ్ల పాలనలో వైసిపి చేయలేని పనిని ఒక్క ఏడాదిలో పూర్తి చేసి... హంద్రీనీవా ద్వారా కృష్ణా నీటిని 738 కి.మీ. దూరంలో ఉన్న కుప్పానికి తీసుకెళ్లాం. 2026 కల్లా వెలిగొండ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. 1996 ఏప్రిల్ 20న వెలిగొండ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. ఆయన చేతులమీదుగానే ప్రాజెక్టును ప్రారంభిస్తాం. ఉత్తరాంధ్రకు గోదావరి నీరు అందించేందుకు 1200 కోట్లతో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనులు మొదలుపెట్టి, చాలావరకు 90శాతం వరకు పూర్తి చేశాం. జనవరికల్లా ఆ పనులు పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం.

### పోలవరం ప్రాజెక్టును ఎప్పటికి పూర్తిచేస్తారు?

పోలవరం ప్రాజెక్టు పనులు 88శాతం పూర్తిచేశాం. 2027 డిసెంబర్ కల్లా పోలవరం పూర్తి చేయబోతున్నాం. డయాఫ్రం వాల్ 75శాతం పని పూర్తి చేశాం. ఫిబ్రవరికి కొత్త డయాఫ్రం వాల్ పూర్తవుతుంది. ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం డిసెంబర్ కల్లా పూర్తవుతుంది. గోదావరి పుష్కరాల కల్లా పనులు పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పోలవరం మనం చూడలేమేమో అన్న దశ నుంచి సమీపంలోనే ప్రాజెక్టును కళ్లముందు సాక్షాత్కరింప జేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాం. మండు వేసవిలో కూడా ఈసారి రాయలసీమలో ప్రాజెక్టులు,రిజర్వాయర్లు కళకళలాడాయి.వర్షాలు రాకపోయినా కరువు ఉండకూడదనే సీఎం చంద్రబాబు ముందుచూపుతో ఒక్క ప్రణాళిక ప్రకారం 95శాతం రిజర్వాయర్లల్లో నీటిని నిలుపుదల చేశాం. శ్రీకృష్ణ దేవరాయల కాలం తర్వాత మళ్లీ చంద్రబాబు పాలనలో ఇన్ని నీళ్లను చూస్తున్నామని రాయలసీమ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరాంధ్రకు కూడా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, ఆ ప్రాంతంలోని 11 ప్రాజెక్టులను రెండేళ్లల్లో పూర్తి చేసేందుకు రూ.2వేలకోట్లతో పనులు చేపట్టాం. సీఎం చంద్రబాబు గారి 40 ఏళ్ల అనుభవం వల్లే ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా సాగుతోంది.





# వైకల్యాన్ని జయించారు.. మీ విజయం అపూర్వం

- ఈ గెలుపు మీ జీవితాల్లో వెలుగులు నింపాలి
- దివ్యాంగులకే కాదు..ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం
- అంధ క్రికెటర్ ఇల్లు లేదని చెప్పడం కదిలించింది
- అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల సీఎంలను కోరతా
- కార్పొరేట్ కంపెనీల సాయం కూడా తీసుకుంటాం
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ భరోసా
- ప్రపంచకప్ గెలిచిన అంధ మహిళా జట్టుకు సన్మానం

అమరావతి (చైతన్యరథం): మన దేశానికి చెందిన అంధ మహి ళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలించిందని మాధ్యమాల్లో చూసి ఆశ్చర్యపోయాను. అదే సందర్భంలో మరొక విషయం కదిలించిం ది.. వైక్యలాన్ని ఎదిరించి కప్పు సాధించిన అంధ మహిళా క్రికెటర్ తనకు ఇల్లు కూడా లేదని చెప్పడం చూశాను. ఇంతటి విజ యంలో భాగస్వామి అయిన ప్రతిభావంతురాలి వేదన కదిలిం చింది. ఈ జట్టుకి నా వంతు ప్రోత్సాహం, భరోసా ఇవ్వాలని భావించాను. వైకల్యాన్ని అధిగమించి చూపునకు నోచుకోని మహిళా బృందం సాధించిన విజయం అపూర్వం. మీ విజయంతో మీలాంటి ఎందరికో ఓ మార్గం చూపారు.. ఈ విజయం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతుందని ఉపముఖ్యమం పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ప్రపంచ కప్ గెలిచిన మహిళల అంధ క్రికెట్ జట్టును సత్కరించారు. ఒక్కో క్రికెటర్ కు తనవంతు ప్రోత్సాహకంగా రూ.5 లక్షల చొప్పున బహూకరించారు. సహాయక సిబ్బందికి రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.84 లక్షలు అందజేశారు. అంధ క్రికెటర్లు ఎదుర్కొం టున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ అంధ మహిళా క్రికెటర్లు చూపిన అంకిత భావం, పడిన కష్టం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం. వారు సాధిం చిన విజయం భారత క్రీడా చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచి పోతుంది. ఈ విజయం మీ జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



**దీపిక గ్రామానికి రోడ్డు..కరుణకుమారికి ఇల్లు..**

ఈ విజయం తాలూకు గుర్తింపు మీకు దక్కాలి. మీ జీవన ప్రమాణాలు మెరుగయ్యేందుకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు సహ కరించాలి. మన రాష్ట్ర క్రికెటర్ల అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి చేయగలిగినంత చేస్తాను. ఇందుకు అవసరం అయితే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ద్వారా కార్పోరేట్ల సాయం కూడా తీసుకుంటాం. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తాను. జట్టుకు సారథ్యం వహించిన కెప్టెన్ దీపిక తన జట్టులో ప్రతిఒక్కరి కష్టాన్ని వివరించింది. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన దీపిక ఆట కోసం పడిన కష్టంతో పాటు తన ఊరికి అవసరం అయిన సదుపాయాల గురించి మాట్లాడి సామాజిక స్పృహని చాటుకున్నారు. ఆమె గ్రామానికి రోడ్డు మంజూరు చేస్తున్నాం. అలాగే అల్లూరి జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణకుమారికి ఇల్లు మంజూరు చేసి కట్టించి ఇవ్వాలని అధికారులకు సూచించారు. అనంతరం మహిళా క్రికెటర్లకు పట్టు చీర ప్రదానం చేసి శాలువా తో సత్కరించారు. ఏపీ హస్త కళలకు సంబంధిచిన జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ డబ్బాలతో కూడిన బహుమతి ప్యాక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు, ఏసీఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్. ప్రశాంత్, క్రికెట్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ ఇన్ ఇండియా చైర్మన్ మహంతేష్ జి.కివదాసన్నవర్, జట్టు మేనేజర్ శిఖాశెట్టి, క్రికెట్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ ఇన్ ఏపీ శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండతో వెలుగులు నింపుతాం

- 2026 కల్లా ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- పనుల రోజువారీ లక్ష్యాలు నిర్దేశించాం
- దగాకి మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

పెద్దదోర్నాల(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా భూమి పూజ చేసుకున్న వెలిగొండ ప్రాజెక్ట్ పనులు 2026కి పూర్తి చేయాలని పట్టుదలతో పనిచేస్తున్నట్లు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టన్నెల్‌లో 18 కి.మీ లోపలి వరకు ఆయన ప్రయాణించి, క్లిష్టమైన లైనింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలసి ప్రాజెక్టు పనుల పురో గతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో ఆయన సమీక్షించారు. ప్రాజెక్టు పరిధిలో ఇప్పుడు జరుగుతున్న పనులతో పాటు డిస్ట్రిబ్యూ టరీ కెనాల్స్ వరకు పూర్తి చేయడానికి మరో మూడు నుంచి నాలు గు వేల కోట్లు అవసరమవుతాయని స్పష్టం చేశారు. ఇన్ని పనులు



ఉండగా.. ఈ ప్రాజెక్టు పూర్తయిపోయిందని జగన్‌రెడ్డి జాతికి అంకితం చేయడం ఎంత విడ్డూరమో ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలో దగాకి మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ గా మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. వెలిగొండ ప్రాజెక్టు లో జగన్ చేసిన తప్పిదాలు మోసం, దగా, జిల్లా రైతులకు తెలియాలనే రైతులతో కలసి సమీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెడ్ రెగ్యులేటర్‌లో 2200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. 18నెలల కాలంలోనే టన్నెల్స్‌లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా..గ్యాంట్రీల సంఖ్యను పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించామని తెలిపారు. ఫీడర్ కెనాల్‌లో 45 వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా ఇప్పటికే 28 వేల క్యూబిక్ మీటర్లు పనులు పూర్తి చేసినట్లు వివరించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం 456 కోట్లతో టెండర్లు ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ డిసెంబర్ లోనే పనులు మొద లుపెట్టి, సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశిం చినట్లు చెప్పారు. తీగలేరు కెనాల్‌కు సంబందించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి, గేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నల్లమల సాగర్ ముంపుతో 9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టామని వివరించారు. మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి, జంట సొరంగా ల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి.. లైనింగ్ పనులు కొత్త లక్ష్యాలు నిర్దేశించి వేగంగా చేస్తున్నామని తెలిపారు.

# త్వరలో ఈడబ్ల్యూఎస్ క్రెడిట్ కో అపరేటివ్ సొసైటీలు

- 2014-19 మధ్యకాలం ఆ కులాలకు స్వర్ణయుగం
- కాపుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు పెద్దపీట
- విదేశీ విద్యా పథకం పునరుద్ధరణకు చర్యలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి
- ఈడబ్ల్యూఎస్ చైర్మన్లు, డైరెక్టర్లతో ఆత్మీయ సమావేశం

అమరావతి(చైతన్యరథం): బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరహాలో అన్ని ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్‌లో కూడా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటు చేయనున్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్తను తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ ఏర్పాటు చేయను న్నట్లు ఎంఎస్‌ఎంఈ పార్కుల్లో ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయు లకు ప్రాధాన్యమిస్తున్నామని వెల్లడించారు. అమరావతిలో రాష్ట్ర సచివాలయంలో ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల తో మంత్రి సవిత శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల ఆర్థిక వృద్ధికి ఆయా కార్పొ రేషన్ల ఆధ్వర్యంలో చేపట్టాలని సంక్షేమ పథకాల అమలుపై సమా వేశంలో చర్చించారు. ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా కుల సంఘాల ప్రతినిధులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కాపు, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, కమ్మ, రెడ్డి, క్షత్రియ, ఇతర ఈబీసీ కులాల సాధికారితకు పలు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈడబ్ల్యూఎస్ కులాల అభ్యున్నతే సీఎం చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు. వివిధ పథకాల



అమలులో భాగంగా 2025-26 బడ్జెట్‌లో ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్లకు కూటమి ప్రభుత్వం రూ.10,608.61 కోట్లు కేటాయించిందన్నారు. వాటిలో ఈబీసీలకు రూ. 915.28 కోట్లు, కమ్మ కార్పొరేషన్‌కు రూ.1,711.42 కోట్లు, రెడ్డి కార్పొరేషన్‌కు రూ.1,946.36 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్ కు రూ.260.20 కోట్లు, కాపు కార్పొరేషన్‌కు రూ.4,884.83 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ.545.05 కోట్లు. బ్రాహ్మణ కార్పొ రేషన్‌కు రూ.345.46 కోట్లు కేటాయించామని వివరించారు.

**కాపుల అభ్యున్నతికి పెద్దపీట**

కాపుల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. 2014-19లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.172 కోట్లతో మంజూరు చేసిన 13 జిల్లా స్థాయి కాపు భవనాలను, 487 మినీ కాపు భవనాలు/కాపు కమ్యూనిటీ హాళ్లను గాలి కొదిలేసిందన్నారు. తొమ్మి జిల్లా స్థాయి కాపు భవనాలను మరియు 421 మినీ కాపు భవనాలు/కాపు కమ్యూనిటీ హాళ్లను రద్దు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నం, నెల్లూరు జిల్లా స్థాయి కాపు భవనాలను, అయిదు కాపు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను పూర్తి చేసిందన్నారు. 50 శాతం పనులతో అసంపూర్తిగా నిలిచిపోయిన తిరుపతి, కర్నూలు జిల్లా స్థాయి కాపు భవనాలను, 70 శాతం పూర్తయిన 39 కాపు మినీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కాపులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని స్పష్టంచేశారు.

**త్వరలో విదేశీ విద్యా పథకం పునరుద్ధరణ**

విదేశాల్లో చదువుకోవాలనే ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల కల నెర వేరుస్తూ, విదేశీ విద్యా పథకానికి త్వరలో శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 2014-19 మధ్య 2,234 విద్యార్థులు విదేశాల్లో విద్యనభ్యసించారు. ఇందు కోసం అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.244 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ విదేశీ విద్యా పథకాన్ని నీరుగార్చారు. నిబంధనల పేరుతో కేవలం 60 మంది విద్యార్థులకు మాత్రమే విదేశీ విద్య చదువుకునే అవకాశం కల్పించారని మండిపడ్డారు. నూతన విధానంలో విదేశీ విద్యా పథకానికి పునరుద్ధరించడానికి సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారని తెలిపారు. 2014-19 మధ్య ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల కోసం అమలు చేసిన అన్నిపథకాలను తిరిగి పున: ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల చైర్మన్లు కొత్తపల్లి సుబ్బారాయుడు, డూండీ రాకేశ్, బ్రహ్మయ్య చౌదరి, బుచ్చి రాంప్రసాద్, సూర్యనారాయణ రాజు, డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఈడబ్ల్యూఎస్ సంక్షే మ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లోయలో ప్రైవేటు బస్సు బోల్తా

**అల్లూరి జిల్లాలో ఘోర ప్రమాదం**
**తొమ్మిది మంది మృతి, పలువురికి గాయాలు**
**మెరుగైన వైద్యం సీఎం చంద్రబాబు ఆదేశం**
**ఘటనాస్థలిని పరిశీలించిన మంత్రులు**
**తక్షణమే సహాయక చర్యలకు ఏర్పాట్లు**
**మృతులు, క్షతగాత్రులకు పరిహారం ప్రకటన**

చింతూరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయ లో పడింది. శుక్రవారం తెల్లవారుజామున చింతూరు - మారే దుమిల్లి ఘాట్ రోడ్డులో రాజుగారిమెట్ట వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 35 మంది యాత్రికులు ఉన్నారు. వీరిలో 9 మంది మృతిచెందారు. 5 మందికి తీవ్రగా యాలు కాగా 23 మంది స్వల్ప గాయాలయ్యాయి. మృతులను ఎన్వీ నాగేశ్వరరావు, శైలజారాణి, శ్యామల, సునంద, శివశంకర్, మధు, శ్రీకళ, ఉమారెడ్డి, కృష్ణకుమారిగా గుర్తించారు. ఘటనా స్థలికి చింతూరు పోలీసులు చేరుకున్నారు. అన్నవరం నుంచి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులోని ప్రయాణికులను చిత్తూరు జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ఘటనాస్థలంలో 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలు చేపట్టారు.

క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. ప్రమాద స్థలాన్ని మండిపల్లి పరిశీలించారు. రవాణా అధికారులకు సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షలు ప్రకటించారు. అనుకోని రోడ్డు ప్రమాదాలు నిండు జీవితాలను బలిగొంటున్నాయని ఆవేదన చెందారు. మంత్రి మండిపల్లి వెంట స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష్ దేవి, జిల్లా సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ ఉన్నారు.

**పరిశీలించిన హెూం మంత్రి అనిత**

చింతూరు బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని హెూం మంత్రి అనిత పరిశీలించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఇప్పటికే నష్టపరిహారం ప్రకటించాం. గాయపడ్డ వారు కోలుకున్న తరువాత రెండు బస్సుల్లో వారందరిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుస్తామని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు డెడ్ బాడీస్ అప్పగిస్తాని చెప్పారు. గతంలో పొగమంచు ఉండడం వల్ల, ట్రావెల్స్‌ను నిలిపివేసేవారు. మళ్లీ ఆ నిబంధనలు ఈరోజు నుంచి అమలు చేస్తున్నాం. డ్రైవర్లకు ఘాట్ రోడ్‌లో ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్స్ ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఘాట్ రోడ్‌లను ప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. ప్రమాద జోన్‌లను గుర్తిస్తామని తెలిపారు.





**రాష్ట్రపతి, ప్రధాని సంతాపం**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ఎక్స్ గ్రేషియాను ప్రధాని మోదీ ప్రకటించారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందడం బాధాకరమన్నారు. గాయపడినవారిని చింతూరు ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. ఉన్నతాధికారులు తక్షణమే ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వ యంతో బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

**స్పందించిన పవన్‌కళ్యాణ్**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పందించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో బస్సు లోయలో పడిన దుర్ఘటనలో తొమ్మిది మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. ఈ దుర్ఘటనలో 22 మంది గాయపడ్డారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని తెలిపారు.

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: మంత్రి లోకేశ్**

రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బస్సు లోయలో పడ యాత్రికులు దుర్మరణం చెందడం బాధాకరమన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

**మెరుగైన వైద్యం అందించాలి**

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మరణించిన వారి కుటుంబా లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఆదేశించారు. ప్రమా దంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు.

**వైద్యసేవలకు ప్రత్యేక బృందాలు**

మంత్రి సత్యకుమార్ క్షత గాత్రులకు వైద్యసేవలు కొనసా గించడంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. చింతూరు సామాజిక ఆసుపత్రిలో క్షతగాత్రులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్షతగాత్రుల్లో కొందరిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తర లించారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుం దని మంత్రి తెలిపారు.

**స్పందించిన మంత్రులు దుర్గేష్, టీజీ భరత్, సుభాష్**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా ఘటనలో 9 మంది యాత్రికులు మృతిపై మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. తులసిపాక ఘాట్ రోడ్డు వద్ద బస్సు లోయలో పడి తొమ్మిది మంది మృతిచెందడం బాధా కరం. కలెక్టర్ దినేష్‌కుమార్‌కి కాల్ చేసి పరిస్థితిని పర్యవేక్షిం చారు. మెరుగైన వైద్య సదుపాయం అందించాలని సూచించా రు. మంత్రి టీజీ భరత్ ప్రమాదంపై స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్

**- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సువర్ణవకాశం**
**- పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు**
**- స్పీడ్ ఆఫ్ బిజినెస్‌కు ప్రభుత్వం పూర్తి సహకారం**
**- ఎస్ఎంఈ ఖాతా వారికి ప్రోత్సాహకాలు అందజేస్తాం**
**- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**
**- ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో ప్రారంభం**

విజయవాడ (చైతన్యరథం): దేశంలోనే పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రం అనుకూలంగా ఉందని..ఈ అవకాశాన్ని పెట్టుబడిదారులు అందిపుచ్చుకుని పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వ ర్యంలో స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో మూడురోజులపాటు నిర్వహించే ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో 2025ను శుక్రవారం మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని అందుకు ప్రభుత్వం పెట్టుబడులు పెట్టేవారి కోసం సింగిల్ విండో ద్వారా 21 రోజుల లోపుగానే అనుమతులు ఇస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఆయన ప్రతినిధిగా బిజినెస్ ఎక్స్‌పో 2025కు హాజరు కావడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వ్యవస్థ, విజనరీ లీడర్ షిప్ కారణంగా రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ప్రభుత్వం ఇప్పుడు స్పీడ్ ఆఫ్ బిజినెస్ నినాదంతో ముందుకు సాగుతోందన్నారు. పెట్టుబడిదా రుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూరగొనటం ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.




**దేశంలోనే మొట్టమొదటి క్వాంటం దిశగా అడుగు..**

క్వాంటం సాంకేతికతలో రాష్ట్రం విప్లవాత్మకమైన ముందగుడు వేసిందని, ముఖ్యంగా దేశంలోనే మొట్టమొదటగా క్వాంటం కంప్యూటర్‌ను స్థాపించబోయే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం గర్వంగా ఉందన్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. క్వాంటం అభివృద్ధికి కేంద్రం కేటా యించిన రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించుకుంటున్న మొట్ట మొదటి రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. కేవలం క్వాంటం కంప్యూటర్‌ను దిగుమతి చేసుకోవడమే కాకుండా క్వాంటం కంప్యూటర్‌ను రాష్ట్రంలోనే తయారు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులకు భద్రత కల్పించటంలో భాగంగా ఎస్క్రో ఖాతా ద్వారా పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలను సకాలంలో అందించడానికి ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. దేశంలో ఏ రాష్ట్రం తీసుకోని విధంగా, పరిశ్రమలకు ఎస్క్రో అకౌం ట్‌ను తెరవడం జరిగిందన్నారు. దీని ద్వారా గతంలో మాదిరిగా ప్రోత్సాహకాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడే పరిస్థితి ఉండదని, నిర్ణీత సమయంలోనే ప్రోత్సాహకాలు అందుతాయని తెలిపారు.

రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామిక అభివృద్ధితో పాటు కాలుష్య రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ఉపాధి విస్తరణ, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్ విధానాల గురించి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా ఉపాధి అవ కాశాలు పెరుగుతాయని, రీజినల్ స్థాయిలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రవేశపెట్టిన రీసైక్లింగ్ పాలసీ పరిశ్రమల వ్యర్థాలను పునర్వినియోగంలోకి తెచ్చేందుకు కీలకమైన ప్లాస్టిక్, మెటల్, సీఅండ్‌డీ రీసైక్లింగ్ యూనిట్లకు 45 శాతం వరకు క్యాపి టల్ ఇన్సెంటివ్‌తో పాటు పలు రాయితీలను ప్రభుత్వం అంది స్తున్నట్లు తెలిపారు. ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో-2025లో 150కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. బ్యాంకింగ్, ఆటోమొబైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు, పర్యాటక, హ్యాండ్ ల్యూమ్స్, నిర్మాణ రంగానికి సంబంధించిన స్టాల్స్ తో పాటు వివిధ రంగాలకు చెందిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో గద్దం శేఖర్‌బాబు, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈవో ఎం.విశ్వ, ఏపీ స్టార్ హెూటల్స్ అధ్యక్షులు ఆర్.వీరా స్వామి, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పి.భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ బి.రాజశేఖర్, కార్యదర్శి టిహెచ్. సుబ్బా రావు, కోశాధికారి ఎస్.అక్కయ్యనాయుడు, పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై దాడి.. రాష్ట్ర అభివృద్ధిపై దాడే

- వైసీపీకి శాశ్వత రాజకీయ సమాధి ఖాయం
- నీలి మీడియా ప్రచారం సిగ్గుచేటు
- సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ బాలకోటయ్య



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతి అంశంపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య తీవ్రంగా ఖండించారు. అమరావతికి వ్యతిరేకంగా వైసీపీ వ్యవహరిస్తే 2029 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు శాశ్వత రాజకీయ సమాధి కట్టడం ఖాయమని హెచ్చరించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా తనను నియమించిన చంద్రబాబుకు ధన్యవాదాలు. ఓ కొత్త జంట పెద్దాయనను దీవించమని అడిగితే..నీ భార్య ముండమో యును గాక' అని దీవించాడట. శుభం పలకరా పెళ్లి కొడక అంటే అశుభం పలికిన చందంగా వైసీపీ తీరు ఉంది. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి లీలలు, వైసీపీ సోషల్ మీడియా దుష్ప్రచారాలు దుర్మార్గంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. అమరావతిపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడానికి పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే 2014 విభజన తేదీకి సంబంధించి వచ్చిన సందేహంపై కేంద్రం కేవలం వివరణ మాత్రమే అడిగింది. దీనిపైనే వైసీపీ మీడియా 'అమరావతి బిల్లు తిప్పి పంపిన కేంద్రం' అని జగన్ కరపత్రిక సాక్షిలో తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పదేళ్ల తర్వాత హైదరాబాద్ పూర్తిగా తెలంగాణకే చెందుతుందని, అంతమాత్రాన రాజధానిని కట్టుకోకూడదని ఆ చట్టంలో లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసమే చంద్రబాబు ఎంతో కసరత్తు చేసి అమరావతిని అక్షయ పాత్రగా ఉండేలా మధ్యస్థ రాజధానిగా నిర్ణయించారు. అమరావతిపై ఏ దాడి జరిగినా అది రాష్ట్రంపై జరిగిన దాడిగా భావించాలి. అమరావతిపై చేసే ప్రతి దాడిని రాష్ట్ర ప్రజలు ఖండించాలి. మూడు రాజధానుల పేరుతో అమరావతిని కూకటివేళ్లతో పెకలించాలని చూశారు. న్యాయస్థానాలు, అమరావతి ఉద్యమం దానిని కాపాడాయి. అమరావతి నిర్మాణం సీఆర్‌డీఏ చట్టం, శాసనసభ తీర్మానం, శాసనమండలి తీర్మానం, రైతులతో చేసుకున్న ఒప్పందం వంటి చట్టాల ప్రాతిపదికన జరిగింది. ఇది చిత్తు కాగితాలపై రాసుకున్న పత్రాలు కాదని స్పష్టం చేశారు. వైసీపీ దుష్ప్రచారాలను భరించలేకే అమరావతికి గెజిట్ నోటిఫికేషన్ కావాలని చంద్రబాబు కోరారు. ఈ శీతాకాల సమావేశాల్లోనే అమరావతికి సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో పెట్టి ఆమోదించాలని, తద్వారా సమస్త ఆరోపణలకు తెరదించాలని కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. అమరావతి మీద వైసీపీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా స్పందించారు. అమరావతి జోలికి వస్తే 2024లోనే ప్రజలు గోరీ కట్టారు. మళ్లీ అమరావతి జోలికి వస్తే 2029లో శాశ్వత రాజకీయ సమాధి కట్టి తీరుతారని హెచ్చరించారు. అధికారంలోకి రాకముందు జగన్‌రెడ్డి అమరావతిని 'అమ్మ' అని పిలిచారు. అధికారంలోకి వచ్చాక అమరావతిని 'నీ అమ్మ' అని పిలిచారు. ఇది ఆయన తత్వం అని విమర్శించారు.

**దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలి**

ప్రస్తుతం దాదాపు రూ.50,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు అమరావతిలో శరవేగంగా జరుగుతున్నాయని, సీఆర్‌డీఏ భవన్ ఏర్పడింది..రాజ్ భవన్ నిర్మాణం చేపట్టబోతున్నారు, క్వాంటం వ్యాలీ, బిట్స్ పిలా వంటి సంస్థలు వస్తున్నాయని తెలిపారు. అమరావతి రాజధాని యొక్క ఆర్థిక ప్రాధాన్యతను నొక్కి చెబుతూ తెలంగాణకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, కర్ణాటకకు బెంగళూరు, మహారాష్ట్రకు బాంబే (ముంబై) ఆయా రాష్ట్రాలకు రాజధానులు ఎలా అయితే అక్షరపాత్రో ఆర్థిక వనరుల నగరాలుగా ఉన్నాయో.. అదేవిధంగా రాష్ట్రానికి అమరావతి కూడా ఆర్థిక శక్తి కేంద్రంగా, ఆలంబనగా మారుతుందని స్పష్టం చేశారు. రాజధాని అనేది కేవలం పరిపాలనా కేంద్రం మాత్రమే కాకుండా, రాష్ట్రానికి ఆర్థికంగా బలాన్ని చేకూర్చే ముఖ్యమైన వనరుగా ఉండాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన. అమరావతిని పరిపాలనతో పాటు పెట్టుబడులు, అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు కేంద్రంగా మార్చాలనేది వారి ఉద్దేశం. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే ప్రయత్నాలు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల యువత భవిష్యత్తును నాశనం చేయడమే అవుతుందని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని.. ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి కార్యక్రమాలను ఆశీర్వదించాలని కోరారు.


## సహకార వ్యవస్థలో అవినీతి ఆరోపణలపై విచారణకు ఏడుగురితో సభా సంఘం




అమరావతి (చైతన్యరథం): అప్కాబ్, డీసీసీబీలు, పీఏసీఎస్‌లలో అవినీతి, అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై విచారణకు ఎన్. అమరనాథ్‌రెడ్డి నేతృత్వంలో కూన రవికుమార్, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, బొలిశెట్టి శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట్రావు, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్ సభ్యులుగా ఏడుగురు సభ్యులతో ప్రత్యేక సభా సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు స్పీకర్ ఒక ప్రకటనలో కార్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. ఈ సభా సంఘానికి వినతులు / ఫిర్యాదులు సమర్పించ దలచినవారు లిఖిత పూర్వకంగా సహాయ కార్యదర్శి శాసనవ్యవస్థ సచివాలయం, రూం.నెంబరు 227-సీ, మొదటి అంతస్తు, శాసనసభ భవన సముదాయం, వెలగపూడి, అమరావతి-522238, గుంటూరు జిల్లా అనే చిరునామాకు గాని, Tel. No. 91-863-2449177, e-mail:apl.apcob@gmail.com మెయిల్‌కు గాని పంపవచ్చునని శాసనవ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర తెలిపారు.

## టీటీడీ ప్రతిష్టను దిగజార్చేలా భూమన వ్యాఖ్యలు

**భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారు: యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహాయాదవ్**



తిరుపతి (చైతన్యరథం): తిరుమలలో దేవుడే లేడన్న మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ ఖండించారు. తిరుపతిలో శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా టీటీడీ ప్రతిష్ఠకు మంటలు పెట్టే ప్రయత్నమని విమర్శించారు. ఏవీఎస్ఓ సతీష్‌కుమార్ మరణంపై భూమన వ్యవహరించిన తీరు అత్యంత అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఏ ఉద్దేశంతో సతీష్ ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నాడు అని భూమన ప్రకటించారో స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో పరకామణి కేసులో నిందితుడు రవికుమార్ తాజాగా విడుదల చేసిన వీడియోపై కూడా స్పందించారు. ఇన్ని సంవత్సరాలు ఏ ప్రకటన ఇవ్వని రవికుమార్.. వరుస ఘటనలు జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా వీడియో విడుదల చేయడం వెనుక ఎవరెవరి ప్రేరణ ఉందో చెప్పాల్సిన బాధ్యత భూమనపై ఉందన్నారు. రాజకీయ అరెస్టులు జరుగుతున్నాయి అన్న వ్యాఖ్యలపై స్పందించారు. చంద్రబాబును తప్పుడు కేసులతో అరెస్టు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు అదే విషయంపై మాట్లాడటమే విచిత్రమని విమర్శించారు. టీటీడీని దోపిడీ చేసిన వారు ఎవరో ప్రజలకు బాగా తెలుసని, ఆ సమయంలో జరిగిన లడ్డూ కల్తీ, కల్తీ నెయ్యి, దర్శనాల అక్రమ వాణిజ్యం, గత ప్రభుత్వ పాలనలోనే వెలుగుచూశాయని అన్నారు. బీఆర్ నాయుడును నిందించడం ద్వారా బాధ్యత తప్పించుకోలేరని హితవుపలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీని బలి చేసే ప్రయత్నాలు ఎప్పటికీ విజయవంతం కావని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు, దారి తప్పించే ప్రెస్ మీట్లు, మత భావాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఇక పనిచేయవు. మీరు చేసిన పనులకు ప్రజలే తీర్పు ఇస్తారని స్పష్టం చేశారు.

### 15న ఆరోగ్యరంగంలో ఏఐ వినియోగంపై

# విజయవాడలో దక్షిణాది రాష్ట్రాల సదస్సు

- నిర్వహణకు 10 ప్రత్యేక కమిటీలు
- హాజరుకానున్న పలువురు నిపుణులు
- వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్

అమరావతి (చైతన్యరథం): విజయవాడలో ఈ నెల 15న 'జాతీయ ఆరోగ్య రంగం-కృత్రిమ మేధ వినియోగ విధానం రూపకల్పన-సంబంధిత విభాగాల భాగస్వామ్యం' సదస్సు ఉన్నత స్థాయిలో జరుగనుందని వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీతో కలిపి 7 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహణ ఏర్పాట్ల కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ 10 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధ ఎలా ఉండా లన్న దానిపై ఈ సదస్సు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తా మని వెల్లడించారు. ఈ సదస్సులో రాష్ట్ర అధికారులతో పాటు ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, కర్నాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ, అండమాన్ నికోబార్ ఐల్యాండ్, లక్షద్వీప్, పుదుచ్చేరిలోని వైద్య ఆరోగ్య శాఖ, ఐటీ శాఖల కార్యదర్శులు, జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్లు సదస్సులో పాల్గొంటారు.

**ఢిల్లీలో జాతీయ సదస్సు**

ఆరోగ్య రంగంలో ఐటీకి అనుసంధానంగా 'కృత్రిమ మేధ'ను వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా జాతీయ స్థాయిలో ఓ ముసాయిదా రూపకల్పనకు కేంద్ర ఐటీ శాఖ సిద్ధమైంది. అమెరికా, ఫ్రాన్స్, యూరప్‌లో కొన్ని దేశాలు ఇప్పటికే ఏఐ స్ట్రాటజీని రూపొందించాయి. ఇదేవిధంగా భారత్‌లోనూ తయారు చేసేందుకు వీలుగా దేశంలో ఎంపికచేసిన 5 రాష్ట్రాల్లో ప్రత్యేక సదస్సులు నిర్వహించి..వాటిల్లో పాల్గొనే సదరు రాష్ట్రాల వైద్య ఆరోగ్య శాఖ, ఐటీ శాఖల కార్యదర్శులు, జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్లు, నిపుణుల నుంచి అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో 26 నుంచి 28వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమిట్ ఫర్ హెల్త్' జాతీయ సదస్సులో ప్రాంతీయ సదస్సుల ద్వారా వచ్చిన అభిప్రాయాలపై చర్చించి ముసాయిదా రూపొందిస్తారని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు.

**ఐదు అంశాలపై ప్రధానంగా చర్చ**

దక్షిణాది సదస్సులో ప్రధానంగా డేటా అండ్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గవర్నెన్స్ అండ్ ఎథిక్స్, పాలసీస్, వర్క్‌ఫోర్స్ అండ్ కెపాసిటీ బిల్డింగ్, రీసెర్చ్, ఇన్నోవేషన్ అండ్ ఎవిడెన్స్ జనరేషన్, హెల్త్ సిస్టమ్ ఇంటిగ్రేషన్ అండ్ ఇంపాక్ట్ అంశాలపై సదరు శాఖల అధికారులు తమ అభిప్రాయాలను తెలియచేస్తారు. ప్రస్తుతం ఆరోగ్య రంగంలో ఐటీ వినియోగం ఎలా ఉంది? వాటివల్ల కనిపిస్తున్న ఫలితాలు, ఇంకా తీసుకోవాల్సిన చర్యలు, ఏఐ వినియోగం తో చేకూరే ప్రయోజనాలపై ఈ కార్యశాలలో విస్తృతంగా చర్చిస్తారు. ఐఐటీ, ఎన్ఐటీ, ఇతర జాతీయ సంస్థల విద్యావేత్తలను కూడా సదస్సులో పాల్గొనేందుకు ఆహ్వానాలు పంపారు. ఈ సదస్సు నిర్వహణలో డబ్ల్యూహెచ్ఓ, ఐసీఎంఆర్, కేంద్ర ఐటీ శాఖలు భాగస్వాములు అవుతున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగే ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన కమిటీలు అవసరమైన చర్యలు తీసుకోవడంలో నిమగ్నమయ్యాయి.

# ఎన్సిపిఎల్ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం

**●పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలనే సిఎస్ఆర్ యాక్టివిటీస్ తెప్పించాం**

**●అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): ఎన్సిపిఎల్ వంటి పెద్ద కంపెనీ ద్వారా పార్వతీపురం మన్యం జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం మండలం పుట్టూరు గ్రామంలో ఎన్సిపిఎల్ కంపెనీవారి ఆధ్వర్యాన సిఎస్ఆర్లో భాగంగా అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విజయచంద్ర చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తరువాత అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎన్సిపిఎల్ వారు పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అందులో నాలుగు కేవలం పార్వతీపురం నియోజకవర్గంలో నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఏ కంపెనీకూడా పార్వతీపురం వైపు చూసేవి కాదు, అసలు సిఎస్ఆర్ యాక్టివిటీస్ జరగడమే అరుదని, ఎన్సిపిఎల్ కంపెనీ వారిని కలిసి పార్వతీపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరగా, పెద్దమనసుతో ముందుకొచ్చి వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. ఎన్సిపిఎల్ కంపెనీ వారికి ఆదాయ వనరులు లేనప్పటికీ కోట్లాది రూపాయల నిధులతో పార్వతీపురం మన్యం జిల్లాను అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కంపెనీ మనకు అంబులెన్స్, బ్లడ్ బ్యాంకులు, అంగన్వాడీ భవనాలు నిర్మించి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రతీ గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. మిగతా కంపెనీల వారు కూడా ఎన్సిపిఎల్ కంపెనీలా ముందుకొచ్చి మన్యం జిల్లాను అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ఈ నియోజకవర్గం గ్రామంలో జన్మించానని, ఈ ప్రాంత సమస్యలను గుర్తించి ఎన్సిపిఎల్ వారికి తెలియజేసి పుట్టిగడ్డ రుణం తీర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు.

ఎన్సిపిఎల్ కంపెనీ ప్రతినిధి **సి.రవికుమార్ మాట్లాడుతూ...** మా కంపెనీ ఆధ్వర్యాన శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ గ్రామంలో అణువిద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే సిఎస్ఆర్ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సిఎస్ఆర్ నిధులతో గతేడాది జిల్లా ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు, పలు గ్రామాల్లో సోలార్ వీధిలైట్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో ఆరు అంగన్వాడీ భవనాలను నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ. 26లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో 4, కురుపాం నియోజవర్గంలో ఒకటి, పాలకొండ నియోజకవర్గంలో ఒకటి చొప్పున నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పార్వతీపురం ప్రాంతంలో ఎన్సిపిఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో ఇటువంటి అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అణువిద్యుత్ పవర్ ప్లాంట్ అంటే ప్రతి ఒక్కరూ భయపడేవారని, అటువంటిది ఏమీ ఉండదన్నారు. దీనిపై ప్రజలు అపోహలు వీడాలన్నారు. భవిష్యత్తో సిఎస్ఆర్ ఫండ్ ద్వారా అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మీ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ ఫండ్ కావాలని, మా ప్రాంతంలో అంగన్వాడి భవనాలు నిర్మించాలని ఎమ్మెల్యే చంద్ర మమ్మల్ని అడగగా, ఆయన కోరికను కాదనకుండా ఈ అంగన్వాడి భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇటువంటి యంగ్ ఎమ్మెల్యే మీ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. స్మశాన వాటిక కావాలని, చిట్టిగెడ్డ వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మించాలని, గెడ్డ అవతల ఉన్న పొలాలకు వెళ్లేందుకు రోడ్డు వేయించాలని దళితులు, గ్రామ ప్రజలు కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎన్సిపిఎల్ కంపెనీ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపించాలి

**● పాతపట్నంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఎంజీఆర్**



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం హిరమండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్లో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు "ప్రజా దర్బార్ " నిర్వహించారు. నియోజకవర్గంలో తొలిసారిగా ఎమ్మెల్యే ఎంజీఆర్ ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తమైయ్యాయి. గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నాయి. ఈ తరుణంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషి పట్ల పలువురు అభినందించారు. ముఖ్యంగా మండలం నుండి వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలతో పాటు... రహదారుల సమస్యలు, విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలు, ప్రధాన సమస్యలే ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. దీనితోపాటు రేషన్ కార్డులు కావాలని పింఛనులు కావాలని, ఇల్లు స్థలాలు కావాలని, గృహ నిర్మాణాలు చేపట్టాలని,వృద్ధులు వికలాంగులు,వితంతువులు వ్యక్తిగత ఫిర్యాదులు పెద్దఎత్తున అందాయని ఎంజీఆర్ వెల్లడించారు. గత పాలనలో పాలకులు, పాలనపై దృష్టి సారించక సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వం మారడంతో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి అనేక సమస్యలు సామాజిక సాంఘిక సమస్యలపై స్పందించి ఫిర్యాదులు ఇస్తున్నారని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు మండల"ప్రజా దర్బార్"కు హాజరై ఆయా వినతులు అందుకున్నారని త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రజాదర్బార్లో ఆయా రెవిన్యూ విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ, ఐటీడీఏ, ఐసిడిఎస్, మండల పరిషత్తు, పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్లో స్వల్ప అగ్ని ప్రమాదం

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ స్టీల్ప్లాంట్ స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. ఎస్ఎంఎస్ విభాగంలో లోహ వ్యర్థాలను మెటల్ పిట్లో డంప్ చేస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అక్కడ ఉన్న ఎండు గడ్డి, చెత్తకు నిప్పు అంటుకోవడంతో స్వల్పంగా మంటలు చెలరేగాయి. అక్కడ పని చేస్తున్న సిబ్బంది ఆందోళనతో వెంటనే బయటకు పరుగులు తీశారు. పొగ ఎక్కువగా రావడంతో గమనించిన కార్మికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు.



# ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం



రాజానగరం (చైతన్యరథం): రుడా ఛైర్మన్ బొద్దు వెంకటరమణ చౌదరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు నేతలు. ప్రజలకు తక్షణ పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు బొద్దు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాదర్బార్ వేదిక ద్వారా ప్రజల సమస్యలు సులభంగా పరిష్కారం కానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వినతులను అందించారని, వాటిని ఒక్కొక్కటిగా స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని బొద్దు వెంకటరమణ చౌదరి సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్తో వెలుగులోకి స్థానిక సమస్యలు

**● ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి**



కొవ్వూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రజలు వారి సమస్యలు తెలుపుతూ భారీగా వినతులు అందజేశారు. తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ మరియు డ్రైనేజ్ నిర్మించాలని, పెనకనమెట్ట గ్రామంలో కొట్టకాలని నందు హ్యాండ్ పంపు ఏర్పాటు చేయాలని, తల్లికి వందనం జమ కాలేదని, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, కొవ్వూరులో రజకుల విశ్రాంతి భవనానికి మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాలను అందించారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరారావు తెలిపారు. సమస్యల పరిష్కార దిశగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, కంఠమని రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, సిద్దా దుర్గాప్రసాద్, సూరపని రంజిత్, పెనుమాక జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ప్రజాదర్బార్



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగిన తనకు ప్రజా సమస్యలపై అవగాహన ఉందని... సమస్యలను పరిష్కరించేందుకే గ్రామ గ్రామాన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహించిన ఎమ్మెల్యే రాము... ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజా దర్బార్లో పాల్గొన్న విన్నకోట పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సమస్యలపై 119 అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. ముందుగా గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో రూ.11 లక్షల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం ప్రజా దర్బార్లో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పిజీఆర్ఎస్లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు జవాబుదారీ తరంగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతాంగానికి మేలు చేసే విధంగా గతంలో ఎన్నడు లేని విధంగా ప్రత్యేక రైల్వే బోగీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలించడమే కాకుండా, కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసామని ఎమ్మెల్యే రాము చెప్పారు. గత ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను గాలికి వదిలేస్తే, రైతులకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వ హయాంలో రూ.80 లక్షల నిధులతో గుడ్లవల్లేరు మండలంలోని కె.వి కెనాల్, పోల్ రాజ్ డ్రైన్ల అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు చెప్పారు.

## జాతీయ జలమార్గం -140కు సంబంధించి ఏ ప్రాజెక్టు కూడా మంజూరు కాలేదు

**● ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్ర మంత్రి సోనోవాల్ సమాధానం**



విజయవాడ / ఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ జలమార్గం-104 (తుంగభద్రనది) అభివృద్ధి ఇంకా ప్రారంభ దశకే పరిమితమైందని కేంద్రం లోక్‌సభలో స్పష్టం చేసింది. తుంగభద్ర నదిని రివర్ క్రూయిజ్ టూరిజం కోసం అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సురేశ్‌కుల బ్యారేజ్ వద్ద ఒక ఫ్లోటింగ్ జట్టి ఏర్పాటు చేయాలని ఇన్లాండ్ వాటర్వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రణాళిక రూపొందించినప్పటికీ, ఇప్పటివరకు ఏ ప్రాజెక్టు కూడా మంజూరు కాలేదని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. లోక్‌సభలో శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ జలమార్గం-104 అభివృద్ధిపై కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వశాఖను ప్రశ్నించగా, ఆ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ లిఖితపూర్వకంగా బదులిచ్చారు. గత ఐదేళ్లలో జాతీయ జలమార్గం-104 అభివృద్ధికి నిధులు మంజూరు, విడుదల, వినియోగం జరగలేదని తెలిపారు. కాబట్టి మల్టీమోడల్ కనెక్టివిటీ వంటి ఏ అభివృద్ధి కార్యక్రమాలు మొదలు కాలేదని పేర్కొన్నారు. జాతీయ జలమార్గం-104పై ఇప్పటివరకు ఏ సరుకు రవాణా కూడా నమోదు కాలేదన్నారు. నీటి ప్రవాహం తక్కువగా ఉండటం, మార్గమధ్యంలో చెక్‌డ్యామ్‌లు, నావిగేషనల్ లాక్‌లు లేని బ్యారేజీలు ఉండటం, క్లియరెన్స్ లేని బ్రిడ్జ్‌లు ఉండటం వంటి నిర్మాణాత్మక సవాళ్లే ఈ జలమార్గం వినియోగాన్ని అడ్డుకుంటున్నాయని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ స్పష్టం చేశారు.

# ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు

**●ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమాల కేసుల్లో ఉత్తర ప్రదేశ్ మొదటిస్థానం**

**●నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకునే అధికారం రాష్టాలదే**

**●ఐఎఫ్‌ఎంఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ**

**●ఏలూరు ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం**



ఏలూరు/ఢిల్లీ, డిసెంబర్ 12: దేశవ్యాప్తంగా రసాయన ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వ, దారి మళ్లించడం వంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని కేంద్ర రసాయనాలు ఎరువులు మంత్రిత్వశాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. రైతులకు ఎరువుల సరఫరాలో అక్రమాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు సంబంధించిన కేసులు అత్యధికంగా ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్‌లలో నమోదు అయినట్టు కేంద్ర మంత్రి తెలియజేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చెప్పిన మంత్రి, అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్- నవంబర్ మధ్య దేశవ్యాప్తంగా 12,814 మంది ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వటంతోపాటు 5,835 డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు, 649 కేసులలో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 3,018 ఎరువుల డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాదిలో మొత్తంగా 105 ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు, 15 మంది డీలర్లపై ఎఫ్కఐఆర్ నమోదు అయిందని, 11 మంది డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది పంటకాలం ప్రారంభానికి ముందు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి రా(ష్టాల వారీగా, నెలవారీగా ఎరువుల అవసరాన్ని అంచనా వేసి రా(ష్టాలకు తగినంత పరిమాణంలో ఎరువులను కేటాయిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన సబ్సిడీ ఎరువుల సరఫరా వ్యవస్థను ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం (ఐఎఫ్ఎంఎస్) ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నిత్యవసర వస్తువుల చట్టం 1955, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం అక్రమార్కులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ వెల్లడించారు.

## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం (చైతన్యరథం): పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహించామని, ఈ సందర్భంగా 667 అర్జీలు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ఈ అర్జీల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే ఆనందరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమోళి, ప్రభుత్వ అధికారులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ : వనమాడి



కాకినాడ (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రతి శుక్రవారం నాడు ప్రత్యేకంగా ప్రజల నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు తీసుకుంటా వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం జగన్నాధపురం శాసనసభ్యులు వారి క్యాంప్ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం స్పెషల్ డేగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధంగా రూపొందించి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ధ్యేయం

**●కాకినాడ ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో వినతులు స్వీకరించిన టీడీపీ నేతలు...**




కాకినాడ (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. శుక్రవారం జరిగిన 34వ వారం ప్రజాదర్బార్‌కు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు.

రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, తల్లికి వందనం, సీఎంఆర్ఎఫ్, చంద్రన్న బీమా, వంటి పలు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రాజ్యసభ సభ్యుల కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ... ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం విస్తృత స్పందనను పొందుతుందన్నారు. రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్‌ఫండ్, ఫీజురీయంబర్స్‌మెంట్, చంద్రన్న భీమా తదితర అంశాలపై వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. ఈ వారం మొత్తం 20 అర్జీలు వచ్చినట్లు, అందులో 10అర్జీలను వెంటనే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రజాధర్‌లో పాల్గొన్న రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించిందన్నారు.

## ప్రజల్లో ఉండి పనిచేయాలి : ఎమ్మెల్యే బోడే ప్రసాద్

**● ద్వితీయ శ్రేణి నాయకత్వానికి పెనమలూరు ఎమ్మెల్యే దిశానిర్దేశం... ప్రజల నుంచి అర్జీల స్వీకరణ**



పెనమలూరు (చైతన్యరథం): ప్రజలలో ఉంటూ, నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు తోడుగా ఉంటామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఆయన ఏర్పాటు చస్త్రశారు. ప్రజా సమస్యలపై అర్జీలు తీసుకున్న ఎమ్మెల్యే... కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నాయకత్వంలో ప్రజలు సమస్య రహిత జీవనం ఉండేలా పని చేస్తామని తెలిపారు. నెలలో 5 రోజులపాటు ప్రజల దగ్గర నుండి నేరుగా అర్జీలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా... తన దగ్గరకు లేదా తన కార్యాలయానికి వచ్చి సమస్యను తెలియజేయాలన్నారు. సమస్య తీవ్రతను బట్టి వ్యక్తిగతంగా లేదా ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేస్తామని, ప్రజలు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అనంతరం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన కార్యకర్తలతో నేను అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతు ఏకపక్షంగా ఉండేలా, ప్రజల్లో ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి లోకేష్ యువతకు ఉద్యోగాలు, పారిశ్రామిక అభివృద్ధి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే నడవడిక ప్రతి నాయకుడు కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

## బాపట్లలో ఆటో బోల్తాపడి ముగ్గురు మృతి... పలువురికి గాయాలు

బాపట్ల (చైతన్యరథం): కొల్లూరు మండలం దోనేపూడి - వెల్లటూరు రహదారిపై అతి వేగంతో వెళ్తున్న ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇంజనీరింగ్ పట్టభద్రులకు స్థానికంగా నైపుణ్య శిక్షణ

◆ ఉచితంగా సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఇంజనీరింగ్ పూర్తి చేసిన పట్టభద్రులకు గన్నవరంలోనే సాఫ్ట్వేర్ శిక్షణ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ పూర్తి చేసిన పట్టభద్రులు సాఫ్ట్వేర్ రంగంలో శిక్షణ కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హైదరాబాద్ లాంటి నగరాలకు తరలి వెళ్తున్నారని ఇలాంటి వారికి స్థానికంగానే శిక్షణ ఇచ్చేలా హెచ్.సి.ఎల్ సంస్థ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నామని యార్లగడ్డ పేర్కొన్నారు. తమ ప్రయత్నాలు ఫలించి జనవరి నుంచి ఇక్కడే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగవ పిల్లల పండుగ, బాలోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ప్రస్తుతం పాఠశాల్లో తొమ్మిది, పది, చదువుకుంటున్న విద్యార్థులందరూ చదువు పూర్తి చేసుకునే నాటికి స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర బడ్జెట్ పది రెట్లు పెంచిన ఘనత చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేసిన కృషి వల్లే విశాఖపట్నంలో 17 మిలియన్ డాలర్లు పెట్టుబడితో గూగుల్ సంస్థ ఏర్పాటు అవుతుంది అన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ఎన్నో కష్టాలను భరించి చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించి బాగా చదువుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవాలు ఉపయోగపడతయన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులని యార్లగడ్డ అభినందించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ఇన్‌ఛార్జ్ సర్పంచ్ పాలడుగు నాని, ఎంపిటిసి పడమట రంగారావు, నాయకులు దేవినేని సులోచన, బోడపాటి రవి, చిమటా రవివర్మ, నిర్వాహకులు పూర్ణచంద్రరావు, కర్ర వరప్రసాద్, గన్నే వెంకట్రావ్, మద్దుకూరి విజయకుమార్, కొల్లి సత్య జగదీశ్వరరావు, జాస్తి విజయ భూషణ్ కుమార్, అనుమోలు వెంకటేశ్వరరావు, హెచ్.ఏం కోడె పార్వతి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా యార్లగడ్డ విద్యార్థినివిద్యార్థులతో కరచలనం చేస్తూ, ఫోటోలు దిగుతూ వారిని ఉత్సాహపరిచారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



వినుకొండ (చైతన్యరథం): ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజాదర్బార్‌కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 45 అర్జీలు రాగా... వినుకొండ పట్టణంతో పాటు గ్రామాల్లో పింఛన్లు, భూ సమస్యలు, తదితర మౌలికసదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందన్నారు.

# చేనేత కళకు చేయూత... వస్త్ర వైభవానికి ఉత్తేజం



విజయవాడ (చైతన్యరథం): భారతీయ సంప్రదాయాల్లో పట్టు వస్త్రలది ప్రత్యేక ముద్రను సంతరించుకుందని.. ఎంతోమంది కళాకారులు కళా నైపుణ్యంతో రూపొందించిన పట్టు వస్త్రలకు ఇండియన్ సిల్క్ గ్యాలరీ వేదికైందని, నేతన్నలే నేరుగా అమ్మకాలు నిర్వహించడం ద్వారా బయటికంటే తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. కేంద్ర చేనేత, జౌళి శాఖ సహకారంతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్ పో ఆధ్వర్యంలో స్థానిక ఏ కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న సిల్క్ ఎక్స్ పో ను శుక్రవారం పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకీ లక్ష్మి ప్రారంభించి పట్టు వస్త్రల స్టాళ్లను తిలకించారు. ఈ ఎక్స్ పో లో స్టాల్స్ ఏర్పాటు చేసిన చేనేత కళాకారులతో స్వయంగా మాట్లాడి చీరల వివరాల తెలుసుకున్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో డిజిటల్ పేమెంట్స్ అమలు చేయండి

వినుకొండ (చైతన్యరథం): సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రిని శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు బోడపూడి వెంకట సుబ్బారావు, అనిల్ కుమార్, పిచ్చయ్య తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో డిజిటల్ పేమెంట్స్, పారదర్శక సేవలకు డిజిటల్ వ్యవస్థకు ప్రతిపాదనలు విన్నవించారు. బోర్డు సభ్యుల ప్రతిపాదనలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. దేవస్థానంలో డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను వేగంగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సభ్యులకు హామీ ఇచ్చారని, బోర్డు తరపున తమ ప్రతినిధిత్వాన్ని వినయపూర్వకంగా అందజేశామని ధర్మకర్తల బోర్డు సభ్యులు మీడియాకు తెలిపారు.



# గ్రామాల్లో మృతుల ఓట్లను తొలగించాలి

◆ఎన్నికల సంఘాన్ని కోరిన టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



గన్నవరం (చైతన్యరథం): గ్రామాల్లో మృతుల ఓట్లను తొలగించాలని నియోజకవర్గంలో ఓటర్ జాబితాను పారదర్శకంగా రూపొందించాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్‌మేనేజ్‌మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కోరారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో శుక్రవారం సాయంత్రం గన్నవరం తహశీల్దారు వారి కార్యాలయంలో నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల అధికారి, తహశీల్దారు కె.వి.శివయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించి నియోజకవర్గ ఓటర్ల జాబితాపై తాజా పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కె.వి.శివయ్య మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా ఈరోజుకు 2,81,396 మంది ఓటర్లుగా నమోదు అయ్యారని మొత్తం 4 మండలాల్లో 307 పోలింగ్ స్టేషన్ల పరిధిలో విజయవాడ రూరల్ మండలంలో 89,998 మంది, గన్నవరం మండలంలో 74,941 మంది, బాపులపాడు మండలంలో 72,391 మంది, ఉంగుటూరు మండలంలో 44,066 మంది ఓటర్లుగా నమోదయ్యారని నియోజకవర్గవ్యాప్తంగా 1200 ఓటర్లు దాటిన 20 బూత్‌లకు సంబంధించి అదనంగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ప్రధాన ఎన్నికల అధికారికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు.

# కార్యకర్తలతో ఎమ్మెల్యే మాధవి ముఖాముఖి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్ టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 29వ డివిజన్ టీడీపీ కమిటీలు, నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పటిష్టత, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ.... రాజకీయాల్లోకి రావడం ప్రజాసేవ కోసం మాత్రమేనని, ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ఎప్పటికప్పుడు టీం వర్క్‌తో పనిచేయాలని, గెలిచిన తర్వాత కూడా ప్రతి కార్యకర్త యాక్టివ్‌గా ఉండాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. పాత అనుభవం-కొత్త ఎనర్జీ కలిసినప్పుడే అభివృద్ధి సాధ్యమని, 2029 ఎన్నికల్లో అద్భుత ఫలితాన్ని తీసుకురావాలంటే ఇప్పటినుంచే బూత్ స్థాయిలో బాధ్యతలు స్పష్టంగా పంచుకొని పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బోండ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఎమ్మెల్యే ఉమా మహేశ్వరరావు ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించారు. మొత్తం 276 అర్జీలు రాగా... వాటిలో ఇంటి నిర్మాణాల కోసం, ఇంటి స్థలాల కోసం150, పింఛన్ల కోసం 75, మరియు పలు సమస్యలపై అర్జీలు వచ్చాయని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఉదయ శ్రీ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయండి

అమరావతి (చైతన్యరథం): చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన చింతలపూడి ఆవశ్యకత గురించి సీఎంకు వివరించారు. గోదావరి జలాలు ఈ ప్రాంతానికి వస్తే రైతులు ఇక్కట్లు తీరి సిరుల పంటలు పండుతాయని చెప్పుకొచ్చారు. ఉమ్మడి కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల్లోని 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. 35 మండలాల్లోని 25 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిస్తోందని వెల్లడించారు.

# ఏపీ అభివృద్ధికి ప్రధాని మోదీ మద్దతు

విజయనగరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 16 నెలల పాలనలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించారని తెలుగుదేశం పార్టీ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సీఎం చంద్రబాబు పాలనపై చాలా విశ్వాసంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతోందని.. మంచి ఫ్యూచర్ ఉందని ప్రధాని ప్రశంసించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన విందుకు తాను హాజరయ్యానని తెలిపారు. ప్రధాని తనను చూసి బాగున్నారా అని పలకరించారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్నారని ప్రధానికి ధన్యవాదాలు చెప్పానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా తాను చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల గెజిట్ విడుదలకు సిద్ధం

- బోర్డు ఛైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్ వెల్లడి



నెల్లూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ఇప్పటికే తమ వద్ద ఉన్న మొదటి సర్వే వక్ఫ్ రికార్డులను 100 శాతం ఉమీద్ పోర్టల్ లో అప్‌లోడ్ చేసి, దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఉమీద్ పోర్టల్ నమోదుకు వక్ఫ్ ట్రిబ్యునల్ 6 నెలలు గడువు పెంచిన విషయాన్ని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రజలకు తెలియచేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎంట్రీలు, వెరిఫికేషన్‌లు, అప్రూవల్‌లు పూర్తిచేయడంలో ఆంధ్ర రాష్ట్రం ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వం రెండవ సర్వే వక్ఫ్ ఆస్తుల గెజిట్‌ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఉన్న పలు వక్ఫ్ ఆస్తుల పాత రికార్డులు ప్రస్తుతం తెలంగాణ వక్ఫ్ బోర్డ్ వద్ద ఉన్నాయనీ, రికార్డుల బదిలీ కోసం స్వయంగా తానే హైదరాబాద్ వెళ్లి తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ను కలసి చర్చలు జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. చర్చలు సఫలీకృతం కావడంతో తెలంగాణ నుంచి ఏపీ యొక్క పాత రికార్డు లు రాబోతున్నాయని తెలిపారు. రెండవ సర్వే గెజిట్ సమాచారం మరియు తెలంగాణ నుండి వస్తున్న పాత రికార్డు లను ఉమీద్ పోర్టల్ లో నమోదు చేయడానికి అదనపు సమయం అవసరం అవుతున్న నేపథ్యంలో సుప్రీమ్ కోర్టు మార్గదర్శకాల ప్రకారం, ఏపీ వక్ఫ్ బోర్డ్, వక్ఫ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా, ట్రిబ్యునల్ 6 నెలల గడువు మంజూరు చేసిందని ప్రకటించారు. మొదటి సర్వే రికార్డులను 100 శాతం అప్‌లోడ్ చేసి ఏపీని దేశంలో టాప్ స్టేట్‌గా నిలబెట్టామని, ఇప్పుడు రెండవ సర్వే గెజిట్ మరియు తెలంగాణ రికార్డులను కూడా పూర్తిస్థాయిలో పోర్టల్ లో నమోదు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి వక్ఫ్ ఆస్తిని చట్ట పరంగా పారదర్శకంగా రక్షించడం వక్ఫ్ బోర్డ్ ప్రధాన లక్ష్యమని ఎటువంటి రాజీ లేదని అన్నారు. డిజిటైజేషన్, రికార్డు శుద్ధికరణ, పారదర్శకత ఇవే తమ ప్రాధాన్యతలనీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అత్యుత్తమ వక్ఫ్ పరిపాలన రాష్ట్రంగా నిలపడమే తన ధ్యేయమని పేర్కొన్నారు.

# ప్రజా పరిపాలన కూటమితోనే సాధ్యం

- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే మిరియాల



రంపచోడవరం (చైతన్యరథం): ప్రజల చెంతకే పాలన అందించాలన్న ప్రధాన ద్యేయంతో కూటమి పాలన సాగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం మండలం సోకులగూడెంలో శుక్రవారం నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ స్థాయి నుండి పై స్థాయి వరకు ఎలాంటి సమస్య ఉన్నా పరిష్కారం చేయడానికి కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందన్నారు. అధికార యంత్రాంగం ప్రజల వద్దకే వచ్చి సమస్యల పరిస్కారం చేసేలా చేయటానికి కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. ప్రతీ కార్యాలయంలో దరఖాస్తుదారులు అందించిన అర్జీకి తిరుగు రసీదు ఇచ్చేలా మరియు ఎప్పటికి పూర్తి చేస్తారో కూడా తెలిపేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో అనుభవం గల ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో నెట్టేసిన గత జగన్‌రెడ్డి సర్కార్‌పై నిప్పులుచెరిగారు. అలాంటి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా పెట్టుబడులు తెస్తూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరేలా కృషి చేస్తున్నమన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊభి నుండి కాపాడే బాధ్యత కూటమి సర్కార్ తీసుకుందన్నారు. చాలా మట్టుకు సమస్యలు సంబందిత అధికారులు వెంటనే పరిస్కారం చేశారు. కొన్ని సమస్యలు సంబంధిత అధికార యంత్రాంగానికి సిఫార్సు చేసి త్వరగా పూర్తి చేసేలా దృష్టి సారించాలని ఆదేశించారు.

# సీఎం చంద్రబాబుకు శాప్ ఛైర్మన్ రవినాయుడు కృతజ్ఞతలు

చిత్తూరు (చైతన్యరథం): చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. తిరుపతిలోని దామినేడు వద్ద ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)కు 28.37 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతిలో క్రీడ అభివృద్ధికి భూమిని కేటాయించాలని గతంలో సీఎం చంద్రబాబుని శాప్ చైర్మన్ రవి నాయుడు కోరిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిని స్పోర్ట్స్ కేంద్రంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. అతి త్వరలోనే స్పోర్ట్స్ సిటీని నిర్మణానికి శ్రీకారం చేపడతామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సిటీకి భూమిని కేటాయించినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్‌తోపాటు క్యాబినెట్ సభ్యులకు రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీ పాలనలో మడకశిరకు ఏం చేశారో చెప్పే దమ్ముందా?

- **వైసీపీ ప్రభుత్వంలో మడకశిర రోడ్లపై మురుగునీరు ప్రవహించలేదా? అవి సాక్షికి కనబడలేదా?**
- **18నెలల్లో మడకశిరలో నేను చేసిన అభివృద్ధి వైసీపీ ఐదేళ్లలో 10శాతం కూడా చేయలేదు**
- **వైసీపీ, సాక్షి మీడియా తీరుపై మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ఫైర్**



మడకశిర (చైతన్యరథం): నియోజకవర్గానికి వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పే దమ్ము వైసీపీ నేతలకు ఉందా? అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు సవాల్ విసిరారు. వైసీపీ ఐదేళ్లపాలనలో మడకశిరకు ఒరగబెట్టిందేమీ లేకపోగా...కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధిపై బురదజల్లడంపై ఎం.ఎస్.రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో ఎం.ఎస్.రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు. మడకశిర నియోజకవర్గంలో 7వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు ఇచ్చేవిధంగా సోలార్ ప్రాజెక్టు ఇవ్వడంతో పాటు దీనికి క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు. అతి త్వరలోనే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరియు చంద్రబాబు కలిసి మడకశిరలో డిఫెన్స్ ఫ్యాక్టరీకి కూడా శంకుస్థాపన చేయబోతున్నారు. టెలికాం కంపెనీని కూడా ఏపీకి సీఎం ఇచ్చారు. మడకశిరకు అడిగిన వెంటనే రెవెన్యూ డివిజన్ ఇచ్చిన చంద్రబాబుకి మడకశిర ప్రజలంతా రుణపడి ఉంటారు.

**అమరాపురం చెరువుకు సీఎం త్వరలో జలహారతి**

నియోజకవర్గ రైతుల చిరకాల కోరికను చంద్రబాబు నెరవేర్చారు. హంద్రీనీవా ద్వారా కృష్ణాజలాలను మడకశిరకు ఇచ్చారు. హంద్రీనీవా ద్వారా అమరాపురం చెరువుకు కృష్ణా జలాలు చేరుతున్నాయి. చెరువు పూర్తిగా నిండిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులు మీదుగా జలహారతి ఇచ్చే కార్యక్రమం నిర్వహించబోతున్నాం. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ వల్ల మడకశిర రైతులు కృష్ణాజలాలు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**దీపికకు అభినందన సభ పెట్టినా వైసీపీకి ఏడుపేనా?**

భారత అంధ మహిళల టీ-20 వరల్డ్ కప్ కెప్టెన్, మన మడకశిర ఆడబిడ్డ దీపికకు అభినందన సభ ఇటీవల నిర్వహించాం. దీనిమీద కూడా వైసీపీ నేతలు ఏడుస్తున్నారంటే వీళ్లకు అభివృద్ధి, ప్రోత్సాహం మీద ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది. సాక్షి ఛానల్‌లో అయితే ముఖ్య అతిథుల పేర్లు కూడా మార్చేశారు. అభినందన సభ కార్యక్రమానికి హీరో సాయికుమార్ వస్తే... శరత్ కుమార్ అని సాక్షి ఛానల్‌లో వేశారు. కూటమి నాయకుల పేర్లు ఎక్కడా వాడలేదంటే వాళ్లకు ఎంత కడుపుమంటో అర్థం అవుతుంది.

**సాక్షికి ప్రభుత్వంపై బురదజల్లడమే పని?**

సాక్షి పత్రిక పూర్తిగా పత్రికా స్వేచ్ఛను వైసీపీకి తాకట్టు పెట్టింది. వైసీపీకి సాక్షి పత్రిక ఒక కరపత్రంలా పనిచేస్తోంది. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలపై కూడా సాక్షి పత్రిక వక్రీకరించి బురదజల్లే ప్రయత్నం బాధాకరం. కేవలం 18నెలల్లో మడకశిరలో భారీ ఎత్తున అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు చేస్తుంటే... సాక్షి పత్రిక ద్వారా అసత్య వార్తలు ప్రచారం చేస్తున్నారు. అసలు వైసీపీ ఐదేళ్ల పాలనలో మడకశిర రోడ్లపై మురుగునీరు పారుతుంటే కనీసం పట్టించుకున్నారా? మా పాలనలో 18నెలల్లోనే మడకశిరలో డ్రైనేజీలు, మెయిన్ రోడ్లతో పాటు గ్రామాల్లో రోడ్లు కూడా నిర్మిస్తున్నాం. అభినందిచాల్సిన పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వంపై వైసీపీ వాళ్లు, సాక్షి పత్రిక అడ్డగోలు ప్రచారం చేయడం సబబా? ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. సాక్షి పత్రికలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి : బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూనే యువత తమ జీవితాలను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. అందుకు అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెండుగా కల్పించేందుకు కూటమి ప్రభుత్వాధినేతలు విశేషంగా కృషిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ - మెప్మా, నిపుణ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని 21 ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ జాబ్‌మేళాలో అభ్యర్థుల ఎంపికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా 20లక్షల మంది యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. గతంలో అర్హులు ఉద్యోగాలను వెతుక్కుంటే వెళ్ళేపరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హతకలిగిన అభ్యర్థులను వెతుక్కుంటూ ఉద్యోగావకాశాలే క్యూకడుతున్నాయన్నారు. చిన్నదనే సాకుతో ఉద్యోగాన్ని వదులుకోకుండా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ,,, అర్హతలకు తగ్గ అనుభవాన్ని గడించిన అనంతరం సొంత ఆలోచనలకు ప్రాధాన్యతనిస్తే బావుంటుందని ఆయన హితవు పలికారు. జాబ్‌మేళాల్లో ఉద్యోగాలు పొందిన వారంతా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎమ్మెల్యే చంటి ఆకాంక్షించారు.

నగర మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ... డ్వాక్రా సంఘాల సభ్యుల పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఆలోచనతోనే జాబ్‌మేళకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. అనంతరం స్వయంగా ఆయా కంపెనీల ప్రతినిధుల వద్దకెళ్ళిన ఎమ్మెల్యే చంటి,,, పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా,,, పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యుల కుటుంబాల్లోని నిరుద్యోగ యువత కోసం నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో మహిళా అభ్యర్థులే అధికంగా ఇంటర్వ్యూలకు హాజరుకావడం విశేషం. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, మెప్మా పిడి మాధవి, డిస్ట్రిక్ట్ మిషన్ కో-ఆర్డినేటర్ మహాలక్ష్మి, టౌన్ కో-ఆర్డినేటర్ ఝాన్సీ, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ పిళ్ళా రాజేశ్వరి, నిపుణ మేనేజింగ్ డైరెక్టర్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# దూసుకుపోతున్న డబుల్ ఇంజన్ సర్కార్ : భూపేష్‌రెడ్డి




జమ్మలమడుగు (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, వీలైన త్వరలోనే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గంలోని జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్న టీడీపీ నాయకుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి పలు సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు డబుల్ ఇంజన్ సర్కార్ దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ 2047 సిబ్బంది, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే కోట్ల జయసూర్య



డోన్ (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి. ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే సూర్య ప్రకాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చక్కటి పరిపాలన అందించడం మా బాధ్యత

● ఆళ్లగడ్డ ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



ఆళ్లగడ్డ (చైతన్యరథం): ప్రజల సమస్యలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంగా చాగలమర్రి ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రత్యక్షంగా వెల్లడించిన సమస్యలు, వినతులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వ్యక్తిగతంగా స్వీకరించి ఒక్కొక్కటిగా సమగ్రంగా పరిశీలించారు. ప్రతి సమస్యను పూర్తిగా విని వెంటనే స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రతి సేవను సమయానికి అందించడం మా బాధ్యత అని అన్నారు. ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో 200 వందలకి పైగా అర్జీలు రావడం జరిగిందని, ప్రతి సమస్యను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం జరిగేలాగా చూడాలని సూచించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. చాగలమర్రి మండలానికి సంబంధించి రూ.4 కోట్ల 42 లక్షల విలేజ్ హెల్త్ క్లీనింగ్ బిల్డింగ్‌లకు కాను 12 గ్రామాలకు ఒక్కో బిల్డింగ్‌కు రూ.42 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, చాగలమర్రి మండలానికి సంబంధించి మొదటి విడత ఎన్ఆర్‌జీఎస్ కింద రూ.2 కోట్ల 57 లక్షలు రోడ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండోవ విడత రూ.2 కోట్ల 60లక్షలు కేటాయించి ఆళ్లగడ్డ ప్రజల అభివృద్ధే ముఖ్య ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో కొంతమంది వైసీపీ నాయకులు ఏదో ప్రెస్‌మీట్ పెట్టి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు గురించి... నా గురించి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని, వాటిని చూస్తూ ఊరుకునేది లేదని, వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరాధారోపణలు చేస్తే సహించేది లేదని అవసరమైతే పరువునష్టం కేసులు వేస్తామని అఖిలప్రియ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి

●అధికారులకు సూచించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



మడకశిర (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ప్రజల వద్ద అర్జీలు తీసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు ఏయే శాఖలకు సంబంధించినవో చూసి వాటిని సంబంధిత అధికారులకు పంపించారు. సమస్యలను తక్షణమే ప్రథమ ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా వచ్చి చెప్పి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

**సమాజానికి నిస్వార్థ సేవ చేయడమే నిజమైన రాజకీయం - ఎన్టీఆర్**

# రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపండి

●ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినుతల వెల్లువ



రాప్తాడు (చైతన్యరథం): రెవెన్యూ సమస్యలతో పాటు ఇతర భూ వివాదాలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు టీడీపీ కార్యాలయానికి వచ్చి అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఓపికగా మాట్లాడుతూ... ఆమె సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో ఎక్కువగా రోడ్లు, పంచాయతీరాజ్ విభాగం, రెవెన్యూ, పింఛన్లు వంటి వాటిపై అర్జీలు ఇచ్చారు. ఇందులో కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మరికొన్నింటికి నిర్ణీత వ్యవధిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ... చెన్నేకొత్తపల్లి మండలంలో గతంలో చాలా భూవివాదాలు ఉండేవని.. గతంలో కొందరు నాయకులు ఇష్టానుసారం భూ ఆక్రమణలకు పాల్పడటం, రికార్డులు మార్చడం వంటివి చేశారన్నారు. వీటి వలన ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. తాము అధికారంలో వచ్చాక వాటికి పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి కచ్చితమైన పరిష్కారం చూపిస్తామన్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని పార్టీకి సంబంధించిన కార్యక్రమాలతో పాటు, ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటి మీద చర్చించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేసారు.మరోవైపు చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాల సమీపంలో సీ.సీ రోడ్డును ప్రారంభించారు. 12 లక్షల రూపాయల మండల పరిషత్ మరియు పంచాయతీ నిధులతో ఈ రోడ్డును నిర్మించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటించి విద్య, వసతి గృహంలో సౌకర్యాల గురించి ఆరా తీశారు. అక్కడే నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణాలను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు.

## అంగవైకల్యం శరీరానికి మాత్రమే కానీ... మేధస్సుకు కాదు



పుట్టపర్తి (చైతన్యరథం): పుట్టపర్తి సాయి ఆరామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గుడిపూడి నారాయణస్వామితో కలసి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతిభలో దివ్యాంగులు సకలాంగులకు దీటుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. వికలత్వం శరీరానికి మాత్రమే కానీ మేధస్సుకు కాదన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ చక్కటి వేదిక



మంత్రాలయం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.రాఘవేంద్ర రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యలు పరిష్కారించే ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ చక్కటి వేదిక అని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కారించేందుకు ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తుందన్నారు. వైసీపీ హయాంలో ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకుతిన్న వైసీపీ నేతలు అధికార దాహం తీరక కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారాన్ని చేస్తున్నారని వారికి ప్రజలు బుద్ధి చెప్పినా ఏమాత్రం సిగ్గులేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

# చైనా వృత్తి నిపుణుల కోసం వెసులుబాట్లు

## వీసాల జారీకి నిబంధనల్లో సడలింపులు



చైనా వృత్తి నిపుణులకు సాధ్యమైనంత వేగంగా బిజినెస్ వీసాలు ఇచ్చేలా భారత ప్రభుత్వం నిబంధనల్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇది కీలక అడుగు కానుంది. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ 'రాయిటర్స్' వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ సడలింపుల వల్ల వీసా జాప్యాలు ఉండవని, దాంతో వ్యాపారాలకు నిపుణుల కొరత లేకుండా చూసుకోవచ్చని వెల్లడించింది. వీసా ఆమోద సమయాన్ని నాలుగు వారాల్లోపునకు కుదించడంతో పాటు కొన్ని పరిశీలన స్థాయిల్ని తొలగించారని అధికారులు చెబుతున్నారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నామనే నెపంతో అమెరికా భారత్‌పై భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలోనే ఆగస్టులో షాంఘై సహకార సంస్థ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు. చైనా అధ్యక్షుడు జింగ్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని ఆ సందర్భంగా ఇద్దరు నేతలు పిలుపునిచ్చారు. సరిహద్దు వివాదాలు పక్కనపెట్టి అన్ని రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తాజా అడుగు పడింది. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత చైనీయులకు ఇచ్చే వీసాలపై కఠిన ఆంక్షలు విధించింది. బిజినెస్ వీసాల పరిశీలనను తీవ్రతరం చేసింది. వీసాలు పొందడంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అయ్యాయని సదరు అధికారులు పేర్కొన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత



## సంతాపం వెలిబుచ్చిన ప్రధాని మోదీ

కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు, ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ. కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు. 1935లో జన్మించిన పాటిల్. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభ 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంత అడ్మినిస్ట్రేటర్ కూడా సేవలందించారు.

# లాలూ కుటుంబంలో ముదిరిన కలహాలు

## ఇంటిని వదిలేసిన సంతానం



తాను ఆర్జేడీ పార్టీ నుంచి, కుటుంబం నుంచి బయటకు వచ్చేసినట్లు బీహార్ మాజీ ముఖ్యమంత్రి రోహిణీ ఆచార్య ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా నీతీశ్ ప్రభుత్వానికి ఆమె చేసిన అభ్యర్థన పోస్టు సోషల్ మీడియాలో వైరల్గా మారింది. అందులో ప్రతి స్త్రీ తల్లిదండ్రుల ఇళ్లల్లో సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రోహిణి ఆచార్య, నీతీశ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సోషల్ మీడియా పోస్టులో బీహార్ మహిళల అభివృద్ధికి నీతీశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రోహిణి ప్రశంసించారు. అయితే స్త్రీల అభివృద్ధికి రూ.10వేలు పంపిణీ, పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లు ఇవ్వడం మాత్రమే సరిపోవని కుమారులతో సమానంగా కుమార్తెలకు హక్కులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు, కుమార్తెల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. బీహార్ ప్రజల్లో పాతుకుపోయిన పితృస్వామ్య మనస్తత్వం, రాజకీయ రంగాలలో మార్పు తీసుకురావాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు, తల్లిదండ్రుల ఇళ్లల్లో కుమార్తెలు ఎటువంటి భయం లేకుండా సురక్షితంగా ఉండే హక్కు వారికి ఉండాలన్నారు. ఇందుకోసం చర్యలు తీసుకోవాలని నీతీశ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. భవిష్యత్తులో దోపిడీ, హింస నుంచి మహిళలను రక్షించడానికి ఇది ఓ ముందడుగుగా భావించాలని పేర్కొన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో ఇప్పటికే పలు సమస్యలు తలెత్తడంతో పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ వేరుగా ఉంటున్నారు. ఇటీవల కుటుంబ కలహాల నేపథ్యంలో లాలూ కుమార్తెలు కూడా ఆయన ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో తాజాగా ఆయన కుమార్తె రోహిణి చేసిన పోస్టుతో వారి కుటుంబంలో కలహాలు మరింత ముదిరినట్లు తెలుస్తోంది.

# మళ్లీ నిరాహారదీక్ష

## వెల్లడించిన అన్నా హజారే



మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే వెల్లడించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఈ చట్టం చాలా కీలకమని అయితే పదే పదే హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు 88 ఏళ్ల హజారే తెలిపారు. ఇప్పుడు తాను చేపట్టే నిరాహార దీక్షయే తన ఆఖరి నిరసన అవుతుందేమోనన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్నా హజారే 2022లో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేశారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో నిరసనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఓ కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర శాసనసభలోని ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాయి. అయితే.. ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఫడణవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో తాను నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఇన్నేళ్లవుతున్నా మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయట్లేదో తెలియట్లేదని విమర్శించారు.

# కరూర్ తొక్కిసలాటపై చెన్నై హైకోర్టు అత్యుత్సాహం

తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి కేసు విచారణ సమయంలో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసుల విచారణ. లిస్టింగ్‌ల వ్యవహారంలో మద్రాస్ హైకోర్టులో ఏదో తప్పిదం జరుగుతోందని అభిప్రాయపడింది. హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ అందించిన నివేదికను పరిశీలించిన అనంతరం సర్వోన్నత న్యాయస్థానం ఈ విధంగా వ్యాఖ్యానించింది. కరూర్ తొక్కిసలాట ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ మద్రాసు హైకోర్టు ఆదేశించడాన్ని సవాలు సవాలు వేస్తూ విజయ్ నేతృత్వంలోని టీవీకే సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. ఈ విషయంలో చెన్నై బెంచ్లో ఏదో తప్పు జరుగుతోందని, కోర్టు అనుసరిస్తున్న నియమాలను పరిశీలిస్తామని వ్యాఖ్యానించింది. రిజిస్ట్రార్ జనరల్ అందించిన నివేదికను కక్షిదారులతో పంచుకొని వారి స్పందన తీసుకోవాలని ఆదేశించింది. కరూర్ తొక్కిసలాట ఘటనలో మద్రాస్ హైకోర్టు జోక్యం చేసుకున్న తీరుపైనా సుప్రీం కోర్టు గతంలో పలు ప్రశ్నలు లేవనెత్తింది. కరూర్ అనేది మధురై బెంచ్ పరిధిలో ఉంటే చెన్నై బెంచ్ ఎలా సిట్ ఏర్పాటుకు ఆదేశిస్తుందని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రోడ్లు నిర్మించడానికి మార్గదర్శకాలను కోరుతూ పిటిషన్ దాఖలైతే... సిట్తో దర్యాప్తు చేయాలని ఆదేశించడాన్ని సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. అంతేకాదు.. సీబీఐ దర్యాప్తును నిరాకరిస్తూ అంతకుముందు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పునకు ఇది విరుద్ధంగా ఉందని పేర్కొంది.

# కర్ణాటకలో కొనసాగుతున్న కుర్చీలాట

## మొన్న సీఎం, నిన్న డిప్యూటీల విందు రాజకీయాలు

కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు, బ్రేక్ ఫాస్ట్ మీట్లు వార్తల్లో నిలుస్తున్నాయి. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్ హౌస్లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బార్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఐతే ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. "ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం" అని డీకే అన్నారు.

# లూథ్రా సోదరుల వ్యాపారాల్లో చీకటి వ్యవహారాలు




గోవాలో అగ్ని ప్రమాదం జరిగిన నైట్ క్లబ్ 'బిర్చ్ రోమియో లేన్ యజమానులు, సోదరులైన సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రాలను థాయ్‌లాండ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దీంతో లూథ్రా బ్రదర్స్ వ్యాపారాలలోని పలు చీకటి కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇతరులతో కలిసి లూథ్రా సోదరులు నిర్వహిస్తున్న 42 కంపెనీలకు ఢిల్లీలో ఒక్కటే అడ్రస్ ఉన్నట్లు విచారణలో గుర్తించామని అధికారులు వెల్లడించారు. ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు, ఎల్ఎల్పీలు సహా 12 వేర్వేరు సంస్థలలో లూథ్రా సోదరులు డైరెక్టర్లు, భాగస్వాములుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. అన్ని సంస్థలకు ఢిల్లీలోని ఓ భవనం చిరునామాగా ఉండడంతో వీరు డమ్మీ కంపెనీలు నిర్వహిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎదుర్కోవడానికి పాటించాల్సిన కనీస భద్రతా సౌకర్యాలు కూడా లేకపోవడంతో నైట్ క్లబ్లో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. బేస్మెంట్లో తగినంత వెలుతురు లేకపోవడం, బయటకు వెళ్లడానికి సరైన మార్గం లేకపోవడంతో చాలామంది అందులోనే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని క్లబ్బులు, రెస్టారెంట్లలో తనిఖీలు చేయడానికి గోవా ప్రభుత్వం పలు బృందాలను ఏర్పాటు చేసింది. అక్రమాలు జరుగుతున్నట్లు అనుమానం ఉన్న క్లబ్బులను ఈ బృందాలు ఇప్పటికే మూసివేసినట్లు అధికారులు వెల్లడించారు.

## మాపై రాడ్లతో దాడి చేశారు

నవంబర్ 1న బంధువులతో కలిసి తాను గోవాలోని నైట్ క్లబ్ 'బిర్చ్ బై రోమియో లేను వెళ్లినప్పుడు అక్కడి సిబ్బంది తమతో అనుచితంగా ప్రవర్తించారని ముంబయికి చెందిన వైభవ్ చందేల్ అనే యువతి పేర్కొన్నారు. క్లబ్లో ఒకే ఎంట్రన్స్, ఎగ్జిట్ ఉండడం వల్ల లోపలికి వెళ్లడం. ఇబ్బంది అవడంతో తాము అక్కడి సిబ్బందిని ప్రశ్నించామన్నారు. దీంతో క్లబ్ మేనేజర్ దురుసుగా ప్రవర్తించాడన్నారు. అక్కడ నుంచి వెళ్లిపోవడానికి తాము ప్రయత్నిస్తుండగా తన సోదరుడు ఓ కుర్చీని తన్నడంతో బౌన్సర్లు తమపై రాడ్లతో దాడి చేశారన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ‘ప్రీవ్ విహార్’ దెబ్బతినడం ఆందోళనకరం

## థాయిలాండ్ -కంబోడియా మధ్య ఘర్షణలు.. - స్పందించిన భారత విదేశాంగ శాఖ



థాయిలాండ్ -కంబోడియా మధ్య ఘర్షణలు కొనసాగుతున్నవేళ భారత్ స్పందించింది. ప్రీవ్ విహార్ పరిరక్షణ సౌకర్యాలు దెబ్బతినడం దురదృష్టకరమని, ఆందోళనకర అంశమని భారత విదేశాంగశాఖ పేర్కొంది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగావున్న ప్రీవ్ విహార్ మానవాళి ఉమ్మడి సాంస్కృతిక వారసత్వ సంపదగా పేర్కొంది.

ఆ ప్రదేశం పరిరక్షణకు సంబంధిత విభాగాలు అన్ని చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నామని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో రెండు దేశాలకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే.. థాయిలాండ్‌లో పార్లమెంట్‌ను రద్దుచేస్తూ ఆ దేశ ప్రధాని అనుతిన్ చార్న్ విరకూల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాజు మహా వజీరాలాంగ్‌కార్న్ అనుమతితో పార్లమెంట్‌ను రద్దు చేశారు. అనంతరం ఎన్నికలకు వెళ్లనున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా అధికారంలోకి వస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కంబోడియాతో ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అక్కడి నియమాల ప్రకారం పార్లమెంట్ రద్దు అనంతరం 45 నుంచి 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

# వాళ్లు.. ఒక్కొక్కరూ పదిమందితో సమానం

- **హెచ్1 బీ ఉద్యోగులు అక్రమ వలసదారులతో పోలిక**
- **అమెరికన్ సీఈవో విద్వేష వ్యాఖ్యలు**

హెచ్-1బీ వీసాదారులు, ముఖ్యంగా భారతీయ ఉద్యోగులపై అమెరికా పోల్‌స్టర్, రాజకీయ వ్యాఖ్యాత మార్క్ మిచెల్ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారు. ఒక్క హెచ్-1బీ వీసా కలిగిన ఉద్యోగి 10మంది అక్రమ వలసదారులతో సమానమంటూ తన అక్కసు వెళ్లగక్కారు. “సిలికాన్ వ్యాలీ శ్రామికశక్తిలో మూడింట రెండింతలు విదేశీయులే. కొన్ని సంస్థలు అయితే 85-95 శాతంమంది భారతీయులనే నియమించుకుంటున్నాయి” అని వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు చెందిన ప్రముఖ పోలింగ్ కంపెనీ రాస్ ముస్సేన్ రిపోర్ట్స్‌కు మార్క్ సీఈఓగా వ్యవహరిస్తున్నారు. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాజీ సలహాదారు స్టీవ్ బానన్ నిర్వహించిన కార్యక్రమంలో మార్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసాదారుల్ని వెనక్కి పంపించేయడం లేదని ట్రంప్ యంత్రాంగంపైనా విమర్శలు చేశారు. “యాపిల్‌వంటి టెక్ దిగ్గజాలవద్ద పనిచేసే ఒక్క హెచ్-1బీ ఉద్యోగి 10మంది అక్రమ ఉద్యోగులతో సమానం. వీరంతా కిందిస్థాయిలోనే ఉంటారు. కానీ భారీగా సొమ్ము వెనకేసుకుంటున్నారు. తక్కువ వేతనాలకు పనిచేసే కార్మికులపై సిలికాన్ వ్యాలీ కంపెనీలు ఆధారపడుతున్నాయి.

ఈ వీసా మార్గాలను ఉపయోగించుకొని కంపెనీలు తక్కువ వేతనానికి పనిచేసే థర్డ్ వరల్డ్ ఇంజినీర్లను అమెరికన్ల స్థానంలోకి తీసుకువస్తున్నాయి. ఇదొక దోపిడీ” అని విషం కక్కారు. సిలికాన్ వ్యాలీలోని 66శాతం టెక్ ఉద్యోగాల్లో విదేశీయులే ఉన్నారని 2025 ఇండస్ట్రీ ఇండెక్స్ గణాంకాలు వెల్లడించాయి. అందులో 23 శాతం భారతీయులని, 18 శాతం చైనా జాతీయులని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో మార్క్ మిచెల్ నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అమెరికాలోని ప్రధాన కంపెనీల్లో భారతీయులను తగ్గించేందుకు తన వంతుగా కన్సల్టెన్సీ సంస్థను ప్రారంభిస్తానని పేర్కొన్నారు. తన జీవితంలో ఇంతకంటే గొప్పగా ఇంకేదీ కోరుకోబోనంటూ తన అక్కసును బయటపెట్టారు. భారతీయులను ఉద్దేశించి మిచెల్ చేసిన వ్యాఖ్యలపట్ల సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయన వ్యాఖ్యలు జాత్యాంహకారాన్ని ప్రతిబింబిస్తున్నాయని తప్పుబడుతున్నారు.




## వాళ్ల పోరు ముదిరితే..

# మూడో ప్రపంచ యుద్ధమే

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై ట్రంప్ సంచలన వ్యాఖ్య

రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఉద్దేశిస్తూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని హెచ్చరించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల్లో యుద్ధంలో దాదాపు 25వేల మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపారు. ‘రక్తపాతం ఆగిపోవాలని నేను కోరుకుంటున్నా. గత నెలలో 25వేల మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో ఎక్కువమంది సైనికులే ఉన్నారు. బాంబుల వల్ల మరికొందరు చనిపోయారు. ఇది వెంటనే ఆగిపోవాలి. అందుకు మేము చాలా కష్టపడి పనిచేస్తున్నాం. ఇలాంటి పోరు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. ఇది చాలా ప్రమాదకరం. అందరూ ఆటలు ఆడుతున్నారని నేను అంతకుముందే చెప్పాను. అలా జరగాలని కోరుకోవడం లేదు’ అని అన్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు. ఇక, నాలుగేళ్లుగా రష్యా- ఉక్రెయిన్ల మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల్లో పురోగతి లేకపోవడంపై ట్రంప్ అసహనంతో ఉన్నారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ అన్నారు. ట్రంప్ ఆయా దేశాల అధికారులనుంచి మాటలు కాకుండా.. ఫలితాలు కోరుకుంటున్నారన్నారు. చర్చలతో విసిగిపోయిన అధ్యక్షుడు చర్యలకు సిద్ధమైనట్లుగా తెలిపారు. ఈ శాంతి ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడంలో ట్రంప్ పరిపాలనా సిబ్బంది చురుకుగా ఉన్నారన్నారు. యూరోపియన్ నేతలతో చర్చించేందుకు అధ్యక్షుడు సిద్ధమైనట్లు వెల్లడించారు. పశ్చిమాసియా రాయబారి స్టీవ్ విట్కాఫ్ బృందం రష్యా- ఉక్రెయిన్‌తో చర్చలు కొనసాగిస్తున్నారన్నారు. ఇక, ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు ట్రంప్ 28 సూత్రాలతో శాంతి ప్రణాళిక ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ



ప్రతిపాదనపై అసంతృప్తిగా ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ 20 పాయింట్లతో కొత్త ప్రణాళికను ప్రతిపాదించారు. దీన్ని అగ్రరాజ్యం అమెరికాకు ఇప్పటికే అందించినట్లు తెలిపారు. దాన్‌బాస్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగించేందుకు సిద్ధంగా లేమని జెలెన్ స్కీ స్పష్టం చేశారు.



## భారత్‌ది అలీన విధానం..

### పుతిన్ పర్యటన నేపథ్యంలో క్రిస్టఫర్ ఉడ్ వ్యాఖ్య

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో ప్రధాని మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం అలీనోద్యమ (నాన్ అలైన్మెంట్) సందేశాన్ని కొనసాగించిందని జఫరీస్ ఈక్విటీ స్ట్రాటజీ గ్లోబల్ హెడ్ క్రిస్టఫర్ ఉడ్ అన్నారు. తన వీక్లీ రిపోర్ట్ ‘గ్రీడ్ అండ్ ఫియర్’లో పుతిన్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఆయన వివరించారు. 2021 తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపునకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్న క్రమంలో పుతిన్ పర్యటించడం.. రష్యాకు భారత్ మద్దతుగా నిలిచినట్టు కాదన్నారు. ‘మోదీ ప్రభుత్వం తమ అలీన విధానాన్ని కొనసాగిస్తుందనేది స్పష్టమవుతుంది’ అని అన్నారు. ఈ క్రమంలో ఇతర దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించేందుకు భారత్ సిద్ధంగా లేదన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు చెందిన వ్యూహాత్మక ప్రాంతం క్రిమియాను 2014లోనే రష్యా స్వాధీనం చేసుకున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

### రష్యా కీలక చమురు క్షేత్రంపై

## ఉక్రెయిన్ వ్యూహాత్మక దాడి

### చర్చలు జరుగుతున్న వేళ.. ఉద్రిక్తమవుతున్న ఘర్షణలు



ఉక్రెయిన్, రష్యామధ్య యుద్ధం ఆపేందుకు ఓవైపు చర్చలు జరుగుతున్నా.. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మాత్రం రోజురోజుకీ మరింత తీవ్రమవుతున్నాయి. తాజాగా కాస్పియన్ సముద్రంలోని రష్యా కీలక చమురు క్షేత్రంపై దీర్ఘశ్రేణి డ్రోన్ దాడులు చేసినట్టు ఉక్రెయిన్ ప్రకటించింది. రష్యాకు చమురునుంచి వస్తున్న ఆదాయంతో యుద్ధాన్ని తీవ్రతరం చేస్తున్నందున.. దానిని దెబ్బతీసే యత్నాల్లో భాగంగా ఈ దాడులు చేసినట్లు పేర్కొంది. చమురు కేంద్రంలోని రిజర్వాయర్లే లక్ష్యంగా డ్రోన్లను ప్రయోగించామని ఉక్రెయిన్కు చెందిన ఓ అధికారి వెల్లడించారు. రష్యాకు చెందిన చమురు క్షేత్రాలే లక్ష్యంగా మరిన్ని దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిపారు. కాగా, ఈ దాడులకు సంబంధించి రష్యా అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మూడేళ్లుగా యుద్ధం చేస్తున్న తమకు సహకరించేందుకు, తమ దేశ సైన్యాన్ని బలోపేతం చేసేందుకు ఐరోపా దేశాలు ఇప్పటికే తేలికపాటి యుద్ధ ట్యాంకులు, గగనతల రక్షణ వ్యవస్థ, ట్యాంకు విధ్వంసక క్షిపణులు, ఇతర ఆయుధాలు అందిస్తున్నట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తెలిపారు. కీవ్‌పై రష్యా దాడులు ఆగట్లేదు కాబట్టి తమకు మరింత మద్దతు ఇవ్వాలని ఐరోపా దేశాలను కోరారు. ఉక్రెయిన్ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన విషయాలపై త్వరలో అమెరికాతోనూ చర్చలు జరపనున్నట్టు పేర్కొన్నారు.

# గిల్ ఫామ్ కోల్పోవడం శుభపరిణామం కాదు

## టీం ఇండియా సభ్యులకు సీనియర్ క్రికెటర్ పఠాన్ సూచనలు




శుభ్మన్ గిల్ ఫామ్ కోల్పోవడం భారత జట్టుకు శుభపరిణామం కాదని, టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. అయితే సంజు శాంసన్‌ను తిరిగి జట్టులోకి తీసుకొచ్చినా వెంటనే ఆశించిన ఫలితాలు రాకపోవచ్చని అతడు అభిప్రాయపడ్డాడు. శాంసన్ కుదురుకోవడానికి కాస్త సమయం పట్టొచ్చని విశ్లేషించాడు. 'శుభ్మన్ గిల్ అద్భుతమైన బంతికి ఔటయ్యాడు. నిజానికి అతడు ఫామ్‌లో ఉండి ఉంటే ఆ బాలు చాలా తేలిగ్గా ఆడేవాడు. ఇక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విషయానికొస్తే.. తన ఆఫ్‌సైడ్ ఆట మీద దృష్టి కేంద్రీకరించాలి. ఔటైనప్పుడు అసలు పొజిషన్లో లేడు' అని ఇర్ఫాన్ అన్నాడు. 'శుభమన్ గిల్ బ్యాట్ నుంచి పరుగులు రాకపోవడం టీమ్ ఇండియాకు మంచి సంకేతం కాదు. అది అతడితోపాటు టీమ్ మేనేజ్మెంట్ మీద కూడా ఒత్తిడిని పెంచుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే.. ఒకవేళ జట్టులోకి సంజుశాంసన్‌ను తీసుకొచ్చినా వెంటనే ఆశించిన ఫలితం కనిపించకపోవచ్చు' అని పేర్కొన్నాడు. అలాగే సూర్యకుమార్ యాదవ్ విపరీతమైన ఒత్తిడిలో ఉన్నాడని ఇర్ఫాన్ తెలిపాడు. 'కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఆటగాడిగా వరుసగా విఫలమవుతున్నాడు. దీంతో అతడు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నాడు. టీ20 వరల్డ్ కప్‌లోగా ఫామ్‌ను అందిపుచ్చుకోవాలి. అతడు సరైన బ్యాటింగ్ ఆర్డర్లో రావాలి. అలాగే అతడి షాట్ సెలక్షన్ సరిగ్గా ఉండాలి. సూర్య, నేరుగా వస్తున్న బంతుల్ని కూడా లెగ్‌సైడ్ ఆడే ప్రయత్నంలో ఔట్ అవుతున్నాడు. ఆ విషయం మీద అతడు దృష్టి సారించాలి. ఎప్పుడైతే బ్యాటర్ ఫామ్లో ఉండరో.. అప్పుడు అతడు ఆఫ్‌సైడ్ నేరుగా బంతిని ఆడే ప్రయత్నం చేయాలి' అని సూర్యకుమార్ యాదవ్‌కు ఇర్ఫాన్ పఠాన్ కీలక సూచనలు చేశాడు.

# స్టార్ రెజ్లర్ రిటైర్మెంట్ వెనక్కి

## యూటర్న్ తీసుకున్న వినేశ్ ఫోగాట్



స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ యూటర్న్ తీసుకున్నారు. రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఒలింపిక్ కలను నెరవేర్చుకునేందుకు మళ్లీ రెజ్లింగ్ రింగ్‌లోకి అడుగుపెట్టాలనుకుంటున్నట్లు చెప్పారు. 2028లో లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో పోటీ పడేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె పోస్టు పెట్టారు. 2024లో పారిస్ ఒలింపిక్స్ మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ రజతం ఖాయం చేసింది. కానీ రెండోరోజు బరువు చూసే సమయానికి 100 గ్రాములు అదనంగా ఉండటంతో ఆమెపై అనర్హత వేటు పడిన సంగతి తెలిసిందే. ఈ బాధతోనే రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన ఆమె హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి, జులానా నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. మరోవైపు, ఈ జూలైలో ఆమె ఒక బాబుకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని కూడా ఆమె పోస్టులో పేర్కొన్నారు. "ఈసారి నేను ఒంటరిగా ప్రయాణించడం లేదు. నా టీమ్‌లో ఇప్పుడు నా కుమారుడు ఉన్నాడు. వాడే నాకు అసలైన ప్రేరణ. నా లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్ ప్రయాణంలో వాడు నా చిట్టి చీర్ లీడర్' అని రాసుకొచ్చారు. వినేశ్ ఇప్పటికి పలుమార్లు ఒలింపిక్స్‌లో పోటీ పడ్డారు. 2016లో జరిగిన ఒలింపిక్స్‌తో ఆమె ఎంట్రీ ఇచ్చారు. అయితే అప్పట్లో మోకాలి గాయంతో క్వార్టర్స్ నుంచి వైదొలగాల్సి వచ్చింది. 2021లో భారీ అంచనాలతో టోక్యో ఒలింపిక్స్‌లోకి అడుగుపెట్టినప్పటికీ.. అక్కడా క్వార్టర్స్‌లోనే అనూహ్యంగా ఓటమి చవిచూశారు. 2024లో త్రుటిలో పతకం చేజార్చుకున్న సంగతి తెలిసిందే.

# వైభవ్ సూర్యవంశీ విశ్వరూపం

## అదరగొట్టిన కుర్రాళ్ళు యూఏఈపై యువ భారత్ ఘన విజయం



అండర్-19 ఆసియాకప్‌లో భారత జట్టు అదరగొట్టింది. యూఏఈని 234 పరుగుల తేడాతో చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా వైభవ్ సూర్యవంశీ (171: 95 బంతుల్లో 9 ఫోర్లు, 14 సిక్సర్లు) విశ్వరూపం ప్రదర్శించిన వేళ 6 వికెట్ల నష్టానికి 433 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 199 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఉద్దిశ్ సురి (78బి) పృథ్వీ మధు (50) మాత్రమే రాణించారు. భారత బౌలర్లలో దీపేశ్ 2, కిషన్ కుమార్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, విహాన్ తలో వికెట్ తీశారు.

### చెలరేగిన చిచ్చరపిడుగు

ఇక తొలి ఇన్నింగ్స్‌లో అరోన్ జార్జి (69బీ 73 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), విహాన్ మల్హోత్ర (69, 55 బంతుల్లోబీ 7 ఫోర్లు 1 సిక్స్) అర్ధ శతకాలతో రాణించారు. వేదాంత్ త్రివేది (38బీ 34 బంతుల్లో, 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. మరో ఓపెనర్, కెప్టెన్ ఆయుష్ మాత్రే (4) విఫలమయ్యాడు. చివర్లో కాన్షిక్ చౌహాన్ (28బీ 12 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్సులు), అభిజ్ఞాన్ కుందు (32బీ 17 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా పరుగులు చేశాడు. యూఏఈ బౌలర్లలో ఉద్దేశ్ సురి, యుగ్ శర్మ 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో వికెట్ తీసుకున్నారు.




# బంతితో మెరిసిన నితీష్

## టీమిండియాకు దూరమైనా దేశ వాళీలో మళ్లీ ఫామ్‌లోకి

ఫామ్ కోల్పోయి ప్రస్తుతం టీమిండియాకు దూరమైన ఆల్రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మాత్రం బంతితో మెరిశాడు. ఆంధ్ర తరపున బరిలోకి దిగిన అతడు మధ్యప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు తీసుకున్నాడు. తొలుత హర్ష్ గవాలిని 5 పరుగుల వద్ద క్లీన్ బౌల్డ్ చేశాడు. తరువాత వరుస బంతుల్లో హర్ ప్రీత్ సింగ్, రజత్ పాటీదార్‌ను ఔట్ చేశాడు. అంతకుముందు ఆంధ్రా జట్టు 19.1 ఓవర్లలో 112కు ఆలౌటైంది. శిఖర్ భరత్ (39బీ 31 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సులు), నితీశకుమార్ రెడ్డి (25బీ 27 బంతుల్లో, 3 ఫోర్లు) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. 113 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన మధ్యప్రదేశ్ జట్టు 17.3 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. రిషబ్ చౌహాన్ (47, 43 బంతుల్లో, 6 ఫోర్లు), రాహుల్ బథమ్ (35బీ 32 బంతుల్లో, 3 ఫోర్లు) రాణించారు. వెంకటేశ్ అయ్యర్ (22బీ 18 బంతుల్లో, 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు.

కెప్టెన్ రజత్ పాటీదార్ డకౌటయ్యాడు. ఆంధ్రా బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి 3, కేవీ శశికాంత్, సత్యనారాయణ రాజు తలో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ మ్యాచ్లో ఆంధ్రాపై మధ్యప్రదేశ్ 4 వికెట్ల తేడాతో గెలిచింది.

# మెరుపు తగ్గిన సూర్యకుమార్




సూర్యకుమార్ యాదవ్ క్రీజులోకి వస్తే.. ప్రత్యర్థులకు ముఖ్యంగా బౌలర్లకు ముచ్చెమటలే. ఎంత మంచి బంతిని సంధించినా.. దాన్ని బౌండరీకి తరలించడం స్కై హాబీ. కానీ కొంతకాలంగా అతడి బ్యాటింగ్లో మెరుపు తగ్గుతోంది. ఇన్నింగ్స్లు గాడి తప్పుతున్నాయి. గత 10 టీ20 ఇన్నింగ్స్లో అతడు కేవలం 222 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 120కి పడిపోయింది. ఓవరాల్ గా అతడి కెరీర్ స్ట్రైక్‌రేట్ 164 05గా ఉండటం గమనార్హం. 19 ఇన్నింగ్స్లో అతడు 12 సార్లు మూడో స్థానంలో, 7 సార్లు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. వీటిలో రెండంటే రెండు మాత్రమే చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఉన్నాయి. పాకిస్థాన్ మీద చేసిన 47, ఆస్ట్రేలియాపై సాధించిన 30 పరుగులు తప్ప. ఇక చెప్పుకోవడానికి ఇంకేమీ లేదు. అయితే వీటిలో కనీసం ఒక్కటంటే ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. మంగళవారం కటక్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టీ20లోనూ కేవలం 12 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు.

### బ్యాటింగ్ ఆర్డర్ మారినందుకా..?

సూర్యకుమార్ సాధారణంగా మూడో స్థానంలో బ్యాటింగుకు వస్తాడు. కానీ ఈ మధ్య కొన్నిసార్లు బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. అవి కూడా సూర్యకుమార్ ప్రదర్శన మీద ప్రభావం చూపుతున్నాయని అభిమానులు, క్రికెట్ పండితులు విశ్లేషిస్తున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేశాడు. 'సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన బ్యాటర్, అతడో మ్యాచ్ విన్నర్. అలాంటి ఆటగాడు తమ జట్టులో ఉండాలని ప్రతిఒక్కరూ కోరుకుంటారు. అయితే అతడు బ్యాటింగ్ ఆర్డర్లో కిందకు వెళ్లడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నా దృష్టిలో అతడు నం.3లో బ్యాటింగ్కు రావాలి, బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులు చేయొద్దు' అని ఉతప్ప విశ్లేషించాడు.

### వీలైనంత త్వరగా..

ప్రతిష్టాత్మకమైన టీ20 వరల్డ్ కప్2026కు ఫిబ్రవరిలోనే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బ్యాటింగ్లో సూర్యకుమార్ యాదవ్ వరుస వైఫల్యాలు టీమ్ ఇండియాను ఇబ్బంది పెడుతున్నాయి. అలాగే వరల్డ్ కప్ నకు ముందు టీమ్ ఇండియా ఆడాల్సిన మ్యాచ్లు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్ తర్వాత.. భారత జట్టు న్యూజిలాండ్ అయిదు టీ20 మ్యాచ్లు మాత్రమే ఆడనుంది. అందుకే సూర్యకుమార్ యాదవ్ వీలైనంత త్వరగా తన రిథమ్లోకి వచ్చి, పూర్వపు ఫామ్ అందుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

చైతన్య రథం
సినిమా
శనివారం 13 డిసెంబర్ 2025 20

# అలరించి.. ఆకట్టుకున్న అఖండ!

## బాలయ్య నటనా పటిమ... బోయపాటి దర్శక మహిమ

### ప్రేక్షక దేవుళ్లకు మందే సాక్షాత్కరించిన సంక్రాంతి




నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన భారీ చిత్రం 'అఖండ 2 భారీ అంచనాల నడుమ ఈ సినిమా ఈ రోజు థియేటర్లలో విడుదలైంది. బాలమురళీకృష్ణ (బాలయ్య) కుమార్తె జనని (హర్షాలి మల్హోత్రా) సైంటిస్ట్. అతి తక్కువ వయసులోనే మంచి ప్రతిభ కలిగిన జనని సైనికుల కోసం తన టీమ్‌తో కలిసి ఓ ప్రాజెక్ట్ చేస్తుంది. మరోవైపు శత్రు దేశాలకు సంబంధించిన వ్యక్తులు భారత్‌పై దాడులు చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఒక్కసారిగా చోటుచేసుకున్న ఓ అనుకోని ఘటన కలకలం రేపుతుంది. పైగా ఆ ఘటన ప్రజల్లో దేవుడిపై నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తుంది. మరోవైపు వరుసగా ఉద్రిక్త సంఘటనలు చోటుచేసుకుంటాయి. ఆ ఉద్రిక్తలను సృష్టించిన దుండగులపై అఖండ (బాలయ్య) ఎలా విరుచుకు పడ్డాడు, దేశాన్ని ఎలా కాపాడాడు, ప్రజల ప్రాణాలను ఎలా రక్షించాడు, ఇంతకీ.. అఖండ కన్నతల్లి కోరిక తీరిందా ? లేదా? అనే మిగిలిన కథను దర్శకుడు అందంగా మలిచి అలరించాడు.

ఎప్పటిలాగే, రెండు పాత్రల్లో బాలయ్య అద్భుతంగా నటించాడు. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో అఖండగా బాలయ్య అభినయం మొత్తం సినిమాకే మెయిన్ హైలైట్. బాలకృష్ణ నుంచి ఆయన అభిమానులు ఎలాంటి సినిమా కోరుకుంటున్నారో, ఈ సినిమా అలాగే భారీ విజువల్స్ మరియు 'వైల్డ్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎలిమెంట్స్' తో సాగింది. ఇక వాటికి తగ్గట్టుగానే తన పాత్రలో డిఫరెంట్ వేరియేషన్స్ చూపిస్తూ, శక్తివంతమైన అభినయంతో బాలయ్య ప్రేక్షకులను మైమరపించారు. నెగిటివ్ పాత్రలో ఆది పినిశెట్టి ఆకట్టుకున్నాడు. ఆది పినిశెట్టి బాలయ్య మధ్య సాగే యాక్షన్ సన్నివేశాలు బాగున్నాయి. తన పాత్రకు ఆది పినిశెట్టి ప్రాణం పోశారు. సంయుక్త మీనన్‌కు గ్లామర్ పాత్ర దొరికింది. ఐతే, ఆమె పతాక సన్నివేశాల్లో ఎమోషనల్‌గా బాగుంది. మరో కీలక పాత్రలో హర్షాలీ మల్హోత్రా నటన కూడా బాగుంది. కబీర్ సింగ్, శశ్వత చటర్జీలతో పాటు మిగిలిన నటీనటులు కూడా తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. బాలయ్య ఎలివేషన్లు.. భారీ యాక్షన్ ఘట్టాలు.. మాస్ డైలాగ్స్.. బాలయ్య అభిమానులకు బాగా నచ్చుతాయి. అఘోరా పాత్ర కనిపించిన ప్రతిసారీ ఇంట్రడక్షన్ సీన్ లాగా స్లో మోషన్ షాట్లతో ఫ్యాన్‌కు కిక్ ఇచ్చేలా బోయపాటి సన్నివేశాలను తనదైన బాణీలో మలిచాడు. మాస్ ప్రేక్షకులకు మాత్రం పూనకాలు తెప్పించే కొన్ని సీన్స్ బాగున్నాయి. బాలయ్య విలన్ల మధ్య ట్రాక్ ఇంకా బెటర్‌గా ఉండొచ్చు.

సాంకేతికంగా చూసుకుంటే ఆ విభాగం పనితీరు చాలా బాగుంది. ఎప్పటి మాదిరిగానే థమన్ ఎస్ సంగీతం సినిమాకు ప్లస్ అయ్యింది. సీ రామ్ ప్రసాద్, సంతోష్ డి డెటాకే సినిమాటోగ్రఫీ సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది. కొన్ని కీలక సన్నివేశాల్లో కెమెరామెన్ల పనితనం చాలా బాగుంది. ఎడిటర్ తమ్మిరాజు నైపుణ్యాన్ని లి సినిమాలోని నిర్మాతలు రామ్ ఆచంట, గోపి ఆచంట పాటించిన ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉన్నాయి. దర్శకుడు బోయపాటి తన దర్శకత్వంతో ఆకట్టుకున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్ టైనర్‌గా వచ్చిన డివోషనల్ టచ్‌తో కూడిన చిత్రం చాలా బాగా ఆకట్టుకుంది. బాలయ్య ఫ్యాన్స్ తో పాటు సాధారణ ప్రేక్షకులకు కూడా ఈ సినిమా ఫుల్ కిక్‌ను ఇస్తోంది. గ్రాండ్ యాక్షన్ విజువల్స్‌తో పాటు బాలయ్య స్క్రీన్ ప్రెజెన్సీ, వైల్డ్ యాక్షన్ సీన్స్, మదర్ సెంటిమెంట్ చాలా బాగున్నాయి.

# ఓటీటీలోకి దూసుకొచ్చిన కాంత

## ఓపెనింగ్స్ ఓకే..కానీ...



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్ హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా దర్శకుడు సెల్వరాజ్ సెల్వమని తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ పీరియాడిక్ సినిమానే కాంత. రానా దగ్గుబాటి అలాగే సముద్రకని లాంటి వెర్సటైల్ నటులు కూడా కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా మంచి ఓపెనింగ్స్ అయితే సాధించింది కానీ అనుకున్న రేంజ్‌ను అందుకోలేక పోయింది. మరి ఫైనల్ గా ఈ సినిమా ఓటీటీలో ఎంట్రీ ఇచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో నేటి నుంచి ఈ సినిమా పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమింగ్ కి వచ్చేసింది. సో అప్పుడు మిస్ అయ్యినవారు ఈ సినిమాని చూడొచ్చు. ఇక ఈ సినిమాకు దుల్కర్, రానాలు నిర్మాణం వహించారు.

# లేటెస్ట్‌గా రానున్న రాజా సాబ్

## విభిన్నంగా ముందస్తు వీడియో




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ అలాగే రిద్ధి కుమార్‌లు హీరోయిన్లుగా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రమే ది రాజా సాబ్. మంచి హైప్ ఉన్న ఈ సినిమా గ్రాండ్ విజువల్ అండ్ హారర్ ఎంటర్టైనర్‌గా వస్తోంది. అనుకున్న సమయానికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్న ఈ సినిమా నుంచి మేకర్స్ లేటెస్ట్‌గా ఓ ఇంట్రెస్టింగ్ మూవ్‌ని అనౌన్స్ చేశారు. దర్శకుడు ఓ వీడియోతో తమ రాజా సాబ్ రిలీజ్‌కి ముందు ప్రపంచంలోకి తీసుకెళ్ళబోతున్నామని తెలిపారు. అసలు సినిమా ప్రపంచాన్ని ఎలా సృష్టించారు. దీని వెనుక ఉన్న కష్టం, సెట్స్ ఇంకా వీఎఫ్ఎక్స్ పనుల్లో ఏం జరిగింది అనే అంశాల్లో జర్నీపై ఒక వీడియో లాంటి ట్రీట్‌ని త్వరలోనే అందిస్తామని తెలిపారు. ఇంకొన్ని రోజుల్లో రాజా సాబ్‌పై మంచి ట్రీట్ ఆన్ ది వే అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# అట్లీతో అల్లు అర్జున్ భారీ ప్రాజెక్టు

## ప్రియదర్శి టీంతో సరికొత్త స్టైల్లో బయటకొచ్చిన బన్నీ పిక్స్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా ఇప్పుడు తన కెరీర్ లోనే కాకుండా ఇండియన్ సినిమా నుంచే ఓ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి ముందు వచ్చిన సెన్సేషనల్ హిట్ చిత్రం పుష్ప చిత్రాలతో స్టైలిష్ స్టార్ ట్యాగ్ నుంచి ఐకాన్ స్టార్‌గా మారాడు. అల్లు అర్జున్ అంటేనే స్టైల్ అన్నట్టు తాను స్టాండర్డ్స్ సెట్ చేసుకున్నాడు. ఆ స్టైలిష్ స్టార్ మళ్ళీ ఇప్పుడు కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవు. లేటెస్ట్‌గా యంగ్ హీరో ప్రియదర్శి అండ్ కో సినిమా టీం బన్నీని కలిసిన పిక్స్ బయటకి వచ్చాయి. ఇందులో అల్లు అర్జున్ లుక్స్ ఇంకా స్టైలింగ్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. మళ్ళీ వింటేజ్ బన్నీని చూస్తున్నట్టుగా అనిపించడంతో నెక్స్ట్ సినిమాలో మాత్రం కిక్ ఇచ్చే ట్రీట్ ఉంటుంది అని డిసైడ్ అయిపోయారు. అట్లీ స్టైలిష్ టేకింగ్‌లో అల్లు అర్జున్ లాంటి హీరో అంటే ఫ్రేమ్ మరింత స్టైలిష్ గా మారిపోతుంది.

# నయనానందంగా సిద్ధం మన శంకర వరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నయనతార హీరోయిన్‌గా దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్న అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రమే మన శంకర వరప్రసాద్ గారు. ఈ సినిమాలో వెంకీ మామ కూడా కీలక పాత్ర చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ సినిమా నుంచి మేకర్స్ రిలీజ్ డేట్ ఎప్పుడు ఇస్తారా అని వారు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షైన్ స్క్రీన్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం ఈ డేట్ అనౌన్స్ చేసేందుకు ఇప్పుడు ఎట్టకేలకు రంగం సిద్ధం అయ్యినట్టు తెలుస్తుంది. మన శంకర వరప్రసాద్ గారు రిలీజ్ డేట్ ఎప్పుడు ఏంటి అనే దానిపై మేకర్స్ రేపు ఓ ప్రెస్ మీట్ ని పెట్టి అందులో రివీల్ చేయనున్నారట. ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్న ఆ బిగ్ డే రానుంది అని చెప్పాలి. మరి ఆ డేట్ ఏంటి అనేది చూడాల్సిందే. ఇక ఈ సినిమాకి భీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

